




# విజయభాను








విశాఖపట్నం, బుధవారం 21-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 61 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### గిరిజనుల నుంచి

## చాలా నేర్చుకోవాలి

- గిరిజనులు ప్రాచీన పర్యావరణాన్ని కాపాడుతున్నారు
- భజువా బహిరంగ సభలో ప్రధాని మోది



న్యూఢిల్లీ: వాతావరణ మార్పులపై ఎలా పోరాడాలో గిరిజనుల నుంచి నేర్చుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన మధ్యప్రదేశ్ శాసన సభ ఎన్నికల సందర్భంగా బీజేపీ తరపున ప్రచారం చేశారు. జభువాలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ భారతదేశంలోని గిరిజనులు ప్రాచీన పర్యావరణ వారసత్వాన్ని కాపాడుతున్నారని ప్రశంసించారు. సంప్రదాయబద్ధంగా శతాబ్దాల తరబడి పర్యావరణంతో సామరస్యంగా జీవిస్తున్నారన్నారు. వాతావరణ మార్పులతో పోరాడే విధానాన్ని గిరిజనుల నుంచి నేర్చుకోవచ్చునని తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలపాటు తప్పుడు పాలన సాగించిందని మోదీ దుయ్యబట్టారు. దేశంలో కూడా ఆ పార్టీ పాలన సక్రమంగా సాగలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి విస్తరించిందని, రైతుల బాధలు, నిరుద్యోగం, నేరాలు పెరిగాయని ఎండగట్టారు. అలాంటి అసమర్థ ప్రభుత్వాన్ని మళ్ళీ ఎన్నుకోవాలని మధ్యప్రదేశ్ ప్రజలు అనుకోవడం లేదని తాను గట్టిగా నమ్ముతున్నట్లు తెలిపారు.

అనంతరం మోదీ తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. తన ప్రభుత్వం ప్రజలందరికీ ప్రయోజనం కలిగేవిధంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తన ప్రభుత్వ కార్యక్రమాలను, చర్యలను సమీక్షించి, తీర్పు చెప్పవచ్చునని స్పష్టం చేశారు. గ్రామాలకు రోడ్లు, ముద్ర రుణాలు, రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయడం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2022 నాటికి అందరికీ గృహ వసతి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సుపరిపాలనకు ఈ పథకాలన్నీ మూల స్తంభాలవంటివని తెలిపారు.

### భూముల సురక్షితానికి వేలిముద్రలు, కనుపాపల ఆధారంగా

# భూధార్

- భార్య భూమిని భర్త కూడా తీసుకోలేడు
- భూసేవ పోర్టల్ ఆవిష్కరణ
- ప్రతీ భూమికీ క్యూఆర్ కోడ్
- భూధార్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



అమరావతి: ప్రతీ భూభాగం, స్థిరాస్తికి రాష్ట్ర వ్యాప్తంగా భూధార్ విశిష్ట సంఖ్య (11 అంకెలతో) అందించే కార్యక్రమాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఉండవల్లిలోని ప్రజావేదిక వద్ద దీనికి సంబంధించిన భూసేవ పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. ఆధార్ మాదిరిగానే భూధార్‌లో భూమి వివరాలన్నీ సమగ్రంగా ఉంటాయని చంద్రబాబు చెప్పారు. భూధార్ కోసం తొలిసారిగా అత్యాధునిక సాంకేతికతను వినియోగించామన్నారు. భూములు సురక్షితంగా ఉన్నాయా? లేదా? అనే విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. దీంతో భార్య పేరు మీద ఉన్న భూమిని ఆమె భర్త సైతం కొట్టేయడానికి వీల్లేదని సీఎం వ్యాఖ్యానించారు. ఫోర్జరీ చేయడానికి కూడా వీల్లేని విధంగా కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ప్రతీ భూమికీ క్యూఆర్ కోడ్ ఉంటుందని.. అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖకు మంచి పేరు తరువాయి 2లో..

### ప్రజాసేవకే

## ఈ జీవితం అంకితం

- సినిమాలకు సమయం లేదు..
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్



జనసేన అధ్యక్షుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మళ్లీ సినిమాల్లో నటించబోతున్నారనే వార్తలు గత కొద్ది రోజులుగా వినిపిస్తున్నాయి. సాయిధరమ్ తేజ్ తమ్ముడు వైష్ణవ్ తేజ్ హీరోగా పరిచయమవుతోన్న సినిమాలో పవన్ కళ్యాణ్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని వార్తలు వచ్చాయి. ఇదిలా ఉంటే, పవన్ కళ్యాణ్ హీరోగా త్వరలో ఓ సినిమా చేయబోతున్నారని.. ఎన్నికల ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నారంటూ ఓ ప్రముఖ వార్తా పత్రికి పేర్కొంది. అయితే ఈ వార్తలపై తాజాగా పవన్ కళ్యాణ్ స్పందించారు. జనసేన పార్టీ అధ్యక్షుడిగా ప్రెస్ నోట్‌ను విడుదల చేశారు.

సినిమాల్లో నటించేంత సమయం తనకు లేదని స్పష్టం చేశారు. ప్రజాసేవకే తన జీవితం అంకితమన్నారు. నేను తరువాయి 2లో..

## కరువును పట్టించుకోరా?

- తోటపల్లి ప్రాజెక్టు గురించి ఆలోచించారా?
- వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన



కురుపాం : ఆంధ్రప్రదేశ్ ప్రజల బాధలు, వారి సమస్యలు పట్టించుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై పోరాటం చేస్తానంటూ భేటీలు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ తరువాయి 2లో..

## ఎన్నికల బరిలో లేను



భోపాల్: కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి, భాజపా సీనియర్ నేత సుష్మాస్వరాజ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇక తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని మధ్యప్రదేశ్‌లో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు. రానున్న 2019 లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగడంలేదని స్పష్టంచేశారు. ఆరోగ్య పరమైన కారణాల వల్ల తాను ఇక ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సుష్మ తెలిపారని సమాచారం. ఈ విషయంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. కానీ నేను వచ్చే ఎన్నికల్లో పోటీ తరువాయి 2లో..






## స్పందన లీకైంది.. ఇక విచారణ ఎందుకు?

### ఆలోక్ వర్మ న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

### నవంబరు 29కి విచారణ వాయిదా

దిల్లీ: సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మను సెలవుపై పంపిన కేసులో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ప్రాథమిక దర్యాప్తు నివేదికపై తన సమాధానాన్ని ఆలోక్ వర్మ నిన్న సుప్రీంకోర్టుకు సమర్పించారు. అయితే సీల్డ్ కవర్‌లో సమర్పించిన ఈ స్పందన మీడియాకు ముందే లీక్ అవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్రంగా మండిపడింది. సీల్డ్ కవర్‌లో ఉన్న వివరాలు బయటకు ఎలా పొక్కాయంటూ ధర్మాసనం ప్రశ్నించింది.

ప్రతి ఒక్క అధికారికి రక్షణ ఉండాలని మేం ప్రయత్నిస్తుంటాం. అందుకే కేసుల్లో గోప్యత ఉండాలని అడుగుతుంటాం. కానీ నేడు సీల్డ్ కవర్‌లో ఆలోక్ వర్మ ఇచ్చిన స్పందన మీడియాకు ముందే లీక్ అయ్యింది. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం ఉందని మేం భావించట్లేదు అని చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలోక్ వర్మ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్‌పై ధర్మాసనం తీవ్రంగా మండిపడింది. మీడియాలో వచ్చిన కథనాలకు సంబంధించిన పత్రా లను లాయర్ నారిమన్‌కు ఇస్తూ.. మీరు సీనియర్ న్యాయవాది. అందుకే ఈ పత్రాలను మీకు ఇస్తున్నాం. వీటిపై స్పందించేందుకు మీకు సమయం కావాలంటే తీసుకోండి. ఆలోగా మేం వేరే కేసులు విచారిస్తాం అని చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్ అన్నారు. వాటిని చూసిన లాయర్ నారిమన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



ఇవి ఎలా లీక్ అయ్యాయో తమకు తెలియదని, దీనికి బాధ్యులైన వ్యక్తులకు సమన్లు జారీ చేయాలని నారిమన్ కోర్టును కోరారు. అనంతరం ఈ కేసు విచారణను నవంబరు 29కి వాయిదా వేశారు.

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆలోక్ వర్మపై విచారణ జరిపిన సీవీసీ ప్రాథమిక నివేదికను తరువాయి 2లో..

# భారత ఆర్థిక వ్యవస్థ-దళితులు అంశంపై డిసెంబర్ 6న జాతీయ సదస్సు

## ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహణ : ఆచార్య పి.అరుణ్ కుమార్

ఆంధ్రయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డిసెంబర్ 6వ తేదీన ఫోరం ఫర్ దళిత్ స్టడీస్ ఆధ్వర్యంలో ఇండియన్ ఎకానమి-దళిత్స్ అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య పి.అరుణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం ఏయూ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 63వ వర్ధంతి సందర్భంగా 70 సంవత్సరాల దళితుల సమగ్ర అభివృద్ధి, మదింపు కోసం ఒక రోజు జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ప్రపంచీకరణ దళితులపై ప్రభావం, ప్రపంచీకరణ చట్టాలు-పర్యావరణం- దళితులు అంశంపై, భారతీయ సంస్కృతి- దళిత అస్తిత్వము-రిజర్వేషన్లు అంశంపై చర్చలు, అవగాహన కలిగించే ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సదస్సులో దళిత విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు సదస్సులో పాల్గొనాలని కోరారు. దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. పలు రాష్ట్రాలలో బహిరంగంగా ప్రాణాలు తీయడం, అమానవీయ సంఘటనలకు పాల్పడటం జరుగుతోందని, వీటిని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

సదస్సు కన్వీనర్ ఆచార్య డి.పుల్లారావు మాట్లాడుతూ సదస్సులో ఆచార్య కె.వెంకటేశ్వర్లు, ఆచార్య కె.లక్ష్మీ నారాయణ, ఆచార్య జె.మనోహర్, ఆచార్య ముజఫర్ అసాది, ఆచార్య అరుణ్ కుమార్ పట్నాయక్, ఆచార్య సి.లక్ష్మణన్,



**వివరాలు తెలియజేస్తున్న ఆచార్య అరుణ్ కుమార్, పుల్లారావులు..**

ఆచార్య ఎన్.సుకుమార్, ఆచార్య ఇ.సుధారాణి, పి.ఆదినారాయణ తదితరులు పాల్గొంటారన్నారు. సదస్సును మూడు టెక్నికల్ సెషన్స్‌గా నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచీకరణ ప్రభావం, దళితుల పరిస్థితులను క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.ప్రేమానందం, డాక్టర్ వి.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శౌర్య పతాక వీరునికి సన్మానం

### ఇది జిల్లాకు ప్రతిష్టాత్మకం: ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: భారత సైనిక దళంలో సిపాయిగా పనిచేస్తూ రాష్ట్రపతి రామనాథ్ కోవిద్ చేతుల మీదుగా శౌర్య పతకాన్ని పొందిన విజయనగరం మండలం జమ్ము నారాయణ పురంకు చెందిన ఆబోతుల వెంకటరావును జిల్లా ఎస్పీ జి. పాలరాజు తన కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు మాట్లాడుతూ - జిల్లాకు చెందిన వ్యక్తికి భారత సైన్యంలోఉన్నతమైన, ప్రతిష్టాత్మకమైన శౌర్య పతకాన్ని లభించడం చాలా గొప్ప విషయమని ఆబోతుల వెంకటరావును జిల్లా ఎస్పీజి. పాలరాజు ప్రశంసించి, ఆయనను సాలువతో సత్కరించి, అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆబోతుల వెంకటరావు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా పోలీసుశాఖ దత్తత స్వీకరించిన జమ్ము ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న ఆబోతుల వెంకటరావు 2009లో భారత సైన్యంలో పనిచేసేందుకు సిపాయిగా ఎంపికయ్యారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రం కుపువరా జిల్లాలో భారత సరిహద్దుల్లో 2016 అక్టోబరు 6న ఆబోతుల వెంకటరావు విధులు నిర్వహిస్తుండగా, పాకిస్తాన్‌కు చెందిన ముగ్గురు మిలిటెంట్లు భారత భూ భాగంలోకి ప్రవేసించేందుకు ప్రయత్నిస్తూ, మిలిటరీ క్యాంప్‌పై దాడికి పాల్పడ్డారు. విధుల్లో ఉన్న ఆబోతుల వెంకటరావు అప్రమత్తమై, మిలిటెంట్లుతో తీవ్రంగా పోరాడి, కాల్పులు జరపగా, ముగ్గురు మిలిటెంట్లు హతమయ్యారు. వెంకటరావు ప్రతిభను గుర్తిస్తూ భారత ప్రభుత్వం 2017 ఆగష్టు 6న శౌర్యపతకాన్ని ప్రకటించగా, 2018 మార్చి 27న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరాష్ట్రపతి రామనాథ్ కోవిద్ చేతుల మీదుగా శౌర్యపతకాన్ని అందుకున్నారు. అంతేకాకుండా, వెంకటరావు సేవలనుగుర్తిస్తూ భారత ప్రభుత్వం నాయక్‌గా ఉద్యోగోన్నతి, జి.ఓ.సి., యునైటెడ్ నేషన్స్ మెడల్స్‌ను కూడా బహూకరించినట్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రూ॥ 10 లక్షల బహుమతిని ప్రకటించినట్లుగా ఆబోతుల వెంకట రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ము ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు రామ్మోహన రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐజి. రామకృష్ణ మరియు ఆర్ఐ శ్రీహరిరావులు పాల్గొని అభినందించారు.

# ఆంధ్రజాలరికి నివాళి



విజయనగరం: ఆంధ్రజాలరిగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ నాట్యాచార్యులు కీ.శే.డాక్టర్ డి.వై.సంపత్‌కుమార్ జయంతి సందర్భంగా మంగళవారం వారి తనయుడు గోపీ సంపత్ సౌజన్యంతో ది గోల్డేన్ హెరిటేజ్ సంస్థ ఆఫ్ విజయనగరం చారిటబుల్ పౌండేషన్ పినవేమలి గ్రామంలో ఏబిసిడి వృద్ధాశ్రమానికి 500 వేల రూపాయలు విరాళం మరియు అక్కడ గల వృద్ధులకు తదితర సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సూర్యలక్ష్మి రవికుమార్, రంజిత్ ప్రసాద్, ప్రసిద్ధ నాట్యాచార్యులు రాధికారాని తదితరులు పాల్గొని సంపత్‌కుమార్‌కు నివాళులు అర్పించారు.

# ఎయిడ్స్ అవగాహనపై పోటీలు

విజయనగరం: వచ్చే నెల ఒకటవ తేదీన జరిగే ప్రపంచ ఎయిడ్స దినోత్సవ సందర్భంగా ఈ నెల 24వ తేదీన హెచ్.ఐ.వి., ఎయిడ్స్ నివారణకు వినత్న ఆలోచనలు అనే అంశంపై వ్యాసరచనన, వకృత్వ, చిత్రలేఖన పోటీలను ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు అన్ని కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 24వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక మహారాజా డిగ్రి కళాశాల (మహిళలు) కోట ప్రాంగణంలో ఉంటాయని తెలిపారు. విజేతలకు డిసెంబర్ 1వ తేదీన బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

# సమాజ నిర్ధేశకులు ఉపాధ్యాయులు

### ఎంపీ రామ్‌మోహన్ నాయుడు



శ్రీకాకుళం : మండలంలోని పెదపాడు ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించే భాంగా ఎంపీ రామ్‌మోహన్ నాయుడు మాట్లాడుతూ, సమాజ దశ, దిశ నిర్ధేశకుడు ఉపాధ్యాయుడని తెలిపారు. చాలా ఏళ్లుగా పెదపాడులోగల ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా అభివృద్ధి జరగలేదని, కానీ ప్రస్తుత విద్యార్థి నిష్పత్తి ప్రకారం 6,7,8 తరగతులు 120 మంది పైగా ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారని, అందులో భాగంగా విద్యాహక్కు చట్టం ప్రకారం ఈ పాఠశాలను ఉన్నత పాఠశాలగా ప్రభుత్వం గుర్తించి తొమ్మిదో తరగతులను ప్రారంభించారు. వచ్చే ఏడాది పదోతరగతి కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఈ పాఠశాల ఉన్నతీకరించడంలో తమ ప్రభుత్వం ఎంతో సహాయం చేసిందని తెలిపారు.

ఇంకా ఈ పాఠశాలకు ఎటువంటి అవసరాలు ఉన్నా తప్పక తాను నేరవేరుస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి రావు, త్రినాధరావు, కోదండ రామన్న, యోగి, మల్లేశు, జి.కృష్ణారావు, ఎస్.కాసుబాబు, ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సత్య వతి, పావని, అప్పల నాయుడు, ఝాన్సీ లక్ష్మి, సూర్య నారాయణ, వ్యాయామ ఉపాధ్యా యుడు జి.మోహన్, బి.త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్ళి కానుక సకాలంలో అందాలి!: జె.సి. ఆకాంక్ష



విజయనగరం: చంద్రన్న పెళ్ళి కానుకలు సకాలంలో అందజేయాలని సంయుక్త కలెక్టర్ జె.వెంకట రమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాండర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకంలో ఏఏ కారణాల వల్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో ప్రశ్నించారు. లాగిన్లోకి రానందున, కుల ధృవీకరణ పత్రంపరిశీలన, డిజిటల్ సంతకం, ఒక్క రపాయి డిపాజిట్, సాంకేతిక కారణాలను వెంటనే పరిషకరించాలని కోరారు. రెండు, మడు రోజుల్లో లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న చెక్క్ లిస్ట్ అప్‌లోడ్ పరిశీలన చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి వద్ద డిజటల్ సంతకం కోసం పెండింగ్‌లో ఉన్నవి వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి నతన సాఫ్టవేర్ పెట్టడం జరిగిందని, చంద్రన్న పెళ్ళి కానుక విధి విధానాలపై ప్రచారం జరగాలన్నారు. పెళ్ళికి ముందు రెండు, మడు నెలల ముందే నమోదు చేసుకుంటే సకాలనంలో కానుక అందుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. పెళ్ళికి 4 గంట ముందు ఫొటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. తేదీ, సమయం, పేర్లు తప్పుగా ఉండరాదని తెలి పారు. వివాహానంతరం రెండు రోజుల్లో తనిఖీచేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా 9వ స్థానంలో ఉందని, నూరు శాతం ఫలితాలు ఉండాలన్నారు.

# కాలినడకన అప్పన్నను దర్శించుకున్న ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే గణబాబు

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి (సింహాద్రి అప్పన్న )ను మంగళ వారం ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కాలినడకన దర్శించుకున్నారు.ప్రతీఏటా కార్తీకమాసంలో దర్శించుకోవటం ఆనవాయితీగా దర్శించుకొనేటట్టుగా ఈ ఏడు దర్శించుకున్నారు .మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటివద్దనుంచి కుటుంబసభ్యులు మరియు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు పార్టీ నాయకులు పెద్దఎత్తున సుమారు ఏడువందల మంది తమడ ఎద్దు తప్పిటగుళ్లు సాము గరిడీలు కాలినడక బయలుదేరి మొదట అప్పన్న సోదరి పైడితల్లి అమ్మవారిని దర్శించుకొని అనంతరం తొలిపావంచా నుంచి మెట్ల మార్గం గుండా సింహగిరికి చేరుకున్నారు సింహగిరికి చేరుకున్న ఆయనకు కొండపైన వర్తకసంఘం సభ్యులు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు అనంతరం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు ఆయన సాదరస్వాగతం పలుకగా అంతరాలయంలో కుటుంబసభ్యుల గోత్రనామాలతో ప్రత్యేకార్చనలు జరిపారు అనంతరం కప్పస్థంబ ఆలింగనం చేసుకోగా బేడా మండపంలో ఆయనకు వైదికులు వేదాశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు ఆయనకు స్వామి ప్రసాదం చిత్రపటం ఆయనకు అందజేశారు అనంతరం ఆయనవెంట వచ్చిన వారికి ఎమ్మెల్యేగారు సింహగిరిపై ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆయనవెంట స్థానిక టీడీపీ నాయకులు మరియు కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి గుసిడి శంకరరావు సతివాడ శంకరరావు నరవల అప్పారావు సింహగిరి మార్కెట్ సభ్యులు



ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు దర్శనం అనంతరం కర్రి స్వామి బృందం ఆయనకు గజమాల శాలువా తో సత్కరించి అప్పన్న చిత్రపటం ఆయనకు అందజేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## భూముల సురక్షితానికి వేలిముద్రలు, కనుపాపల ఆధారంగా భూధార్

రాబోతోందని ఆయన చెప్పారు. భూధార్ తీసుకురావడం ఒక చరిత్రని.. దీనిలో భాగస్వాములైన అధికారులందరికీ చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

వేలిముద్రలు, కనుపాపల ఆధారంగా మనుషులకు ఆధార్ ఇచ్చినట్లే.. భూములు, ఆస్తుల గుర్తింపునకు సర్వేనెంబర్లు, సబ్‌డివిజన్ల ఆధారంగా అక్షాంశ, రేఖాంశాలతో భూధార్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని 2.84 కోట్ల వ్యవసాయ భూములు, 0.32 కోట్ల పట్టణ ఆస్తులు, 0.84 కోట్ల గ్రామీణ ఆస్తులకు భూధార్ కేటాయిస్తున్నారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, పంచాయతీ, పురపాలక, అటవీ శాఖలు ఈ ప్రాజెక్టులో భాగం పంచుకుంటాయి. ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలంలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ప్రారంభించారు. అక్కడ విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తీసుకొచ్చారు.

## కరువు తాండవం చేస్తున్నా పట్టించుకోరా?

పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర సమస్యలను వదిలేని పక్క రాష్ట్ర నేతలతో భేటీలవుతూ ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కరువు తాండవం చేస్తుంటే పట్టించుకోని చంద్రబాబు.. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానంటూ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు చేసిన అవినీతి బయటపడకుండా కాపాడుకునేందుకే సీబీఐ ప్రవేశాన్ని రద్దు చేస్తూ జీవో తెచ్చారని ఆరోపించారు. చంద్రబాబుపై

విచారణ చేయమని హైకోర్టు ఆర్డర్ ఇస్తే.. ఏపీకి హైకోర్టు కూడా అవసరం లేదని జీవో ఇచ్చినా ఇస్తేస్తారని ఎద్దేవా చేశారు. 302 రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా విజయనగరం జిల్లా కురుపాంలో నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన చంద్రబాబు పాలన తీరును చీల్చి చెండాడారు.

*తోటపల్లి ప్రాజెక్టు గురించి పట్టించుకున్నారా?*

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొన్న చంద్రబాబు కురుపాం ఎమ్మెల్యే పుష్పవాణిని ప్రలోభపెట్టారు. కానీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా విలువలతో కూడిన రాజకీయాలు చేశారు పుష్పవాణి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయంలోనే కురుపాం అభివృద్ధి చెందింది. ఎందరికో ఇళ్లను నిర్మించి ఇచ్చారు. కానీ చంద్రబాబు పాలనలో ఊరికి నాలుగైదు ఇళ్లను కూడా ఇవ్వలేదు. వైఎస్సార్ సీఎం అయ్యాక తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణ పనులు పరుగులు పెట్టించారు. ఆయన హయంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయి. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక తోటపల్లి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు ఏనాడు పట్టించుకోలేదు అని వైఎస్ జగన్ ఆరోపించారు.

## ప్రజాసేవకే ఈ జీవితం అంకితం

త్వరలో ఒక సినిమా చేయబోతున్నట్లు కొన్ని మాధ్యమాల్లో వచ్చిన వార్తలు నిజం కాదు. ఏ చిత్రంలోనూ నటించేందుకు అంగీకారం తెలపలేదు. సినిమాలో నటించేందుకు అవసరమైన సమయం లేదు. ప్రజా జీవితానే పూర్తి సమయం కేటాయించాను. ప్రజల్లోనే ఉంటూ, జనసైనికులు, అభిమానులతో కలిసి పాలకుల తప్పిదాలను బలంగా వినిపిస్తున్న తరుణమిది. సినిమాలపై దృష్టి సారించడం లేదు. నా ఆలోచనలు అన్నీ ప్రజాక్షేమం కోసమే. నా తపన అంతా సమసమాజ స్థాపన కోసమే అంటూ తన ప్రకటనలో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## నేను ఎన్నికల బరిలో లేను

చేయకుండా ఉండేందుకు నా మనసును సిద్ధం చేసుకున్నాను అని 66 ఏళ్ల సుష్మ తెలిపారు. సుష్మాస్వరాజ్ మధ్యప్రదేశ్‌లోని విదిశ ఎంపీ. ఆమె ఏడు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ, టెలికమ్యూనికేషన్స్, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖల మంత్రిగా పనిచేశారు. అయితే సుష్మ ఎన్నికలకు దూరంగా ఉంటే రాజ్యసభ ద్వారా అయినా ఆమెను పార్లమెంటుకు తీసుకురావాలని భాజపా వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. సుష్మాస్వరాజ్ 2016లో మధుమేహం కారణంగా కొన్ని నెలల పాటు అధికారిక విధుల నుంచి దూరంగా ఉండాల్సి వచ్చింది. సుష్మకు గతంలో కిడ్నీ మార్పిడి కూడా జరిగిన సంగతి తెలిసిందే.

## స్పందన లీకైంది.. ఇక విచారణ ఎందుకు?

నవంబరు 12న సుప్రీంకోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించింది. ఆలోక్‌వర్మపై వచ్చిన కొన్ని అభియోగాలపై మరింత దర్యాప్తు చేపట్టాల్సి ఉందని, దీనికి కొంత గడువు అవసరమని సీవీసీ తెలిపింది. ఈ నివేదికపై స్పందించాలని కోర్టు ఆలోక్‌వర్మను ఆదేశించింది. ఈ మేరకు ఆలోక్ వర్మ తన స్పందనను సోమవారం సీల్డ్ కవర్‌లో సమర్పించారు. అయితే అంతకంటే ముందే ఆలోక్ వర్మ సమాధానం ఇదేనంటూ మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# సత్యదేవున్ని దర్శించిన ఫిషర్స్ కమీషనర్ రమా శంకర్ నాయక్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ఫిషర్స్ కమీషనర్ రమా శంకర్ నాయక్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతము పలికారు.దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేసి అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ముగిసిన 51వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ...



చోడవరం : ఈ నెల 14న ప్రారంభించిన 51వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు మంగళ వారంతో ముగిసాయి. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మండల స్థాయి, జిల్లా, జోనల్ స్థాయి పోటీలను నిర్వహించారు. గ్రంధపాలకుడు డి.గోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభకు ఎం.ఈ.ఒ, ఎం.పి.టి.సి.లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఒ. జి.జె.సుందర్ సింగ్ మాట్లాడుతూ పెరుగుతున్న నాగరికతను అనుసరించి ఆధునీకరించాలని, అంతర్జాల సదుపాయం, కంప్యూటరు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పోటీ పరీక్షలకు అవసరమగు అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆధునిక కాలం నుండి గ్రంధాలయాలకు ఓ ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. పుస్తకం ఓ మంచి నేస్తమనే విషయాన్ని పిల్లలు, పెద్దలు గ్రహించాలన్నారు. పుస్తక పఠనాన్ని గ్రంధాలయాల ద్వారా అలవాటు చేయవచ్చునని తెలిపారు. పుస్తక పఠనంతో అన్ని రంగాల వార్కి మెదడు చురుకుగా పనిచేస్తుందని, మరింత విజ్ఞానం పొందవచ్చునని తెలియజేసారు. స్నేహితుని కంటె పుస్తకం ఎంతో మేలు చేస్తుందనే విషయాలను తెలిపారు.

అనంతరం విజేతలకు ఎం.పి.టి.సి. మారేడుపూడి రమాదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు మాజీ వార్డు మెంబరు తానారం శ్రీను గ్రంధాలయ సభ్యత్వ సొమ్ము చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వి.స్వామి, ఓ.వి.వి.రామక్రిష్ణ, వై.ఎన్.వి.ఎన్.మురళి, ఏ.ఎస్.ఎస్.శర్మ, బి.వెంకటపతిరాజు, కె.భవానీశంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిపేటలో ఉచిత వైద్యశిబిరం

## ప్రారంభించిన భరత్




భీమునిపట్నం : భీమిలి మండలం మజ్జిపేటగ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్గీయ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి మనవడు ఎం.భరత్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాన్ని ఎమ్.పి.ఎం.ట్రస్ట్ మరియు ఎన్.టి.ఆర్. సేవాసమితి ట్రస్ట్‌తో కలిసి నిర్వహిస్తున్నారని ఉచిత వైద్య శిబిరమును భరత్ దగ్గరుండి పర్యవేక్షించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసు కోవడం, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . స్వర్గీయ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరం కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొన్నామని ఆయన నిర్దేశించిన విధంగా వైద్య శిబిరాలను కొనసాగిస్తామని అన్నారు. అలాగే తాత స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగ పడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత పరీక్షలు ,కంటి వైద్య పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో సుమారు మూడు వందల మందికి చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఎ. శ్రీనివాసు, పి.వి. రామారెడ్డి, గీతం వైద్య సిబ్బంది, మజ్జిపేట నాయుకులు గాడు తాతినాయుడు, జోగినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు పట్టాలు పంపిణి

భీమునిపట్నం: గంటా క్యాంపు కార్యాలయంలో భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీ రేఖవానిపాలెంలో వున్న 18 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిక్కాల విజయబాబు, మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎ,ఎన్ రాజు, భీమిలి ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా విజయబాబు, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖవానిపాలెం మాజీ సర్పంచ్ ఎస్. శ్రీను, మార్కెట్ కమిటి చైర్మన్ కోరాడ నాగభూషణరావు, నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, డి.ఎల్ డి చైర్మన్ గాడు.వెంకటప్పడు,తెలుగు మహిళా అద్యక్షురాలు కురుమిన లీలావతి,మండల టిడిపి అద్యక్షులు డి.ఎ.ఎన్,రాజు,మణిశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాలో బడా భవనాలు



భీమునిపట్నం: భీమిలి మండలం కె నగరపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మంగమారి పేట, చేపల తిమ్మాపురానికి సంబంధించినదని బీచ్ రోడ్‌కు ఇరువైపులా సముద్రపు ప్రాంతం సర్వేనంబర్ 314 పార్ట్ లో ఎటువంటి ఆదారాలు పర్మిషన్‌లు లేకుండా వ్యాపారవేత్తలు సి.ఆర్ జేడ్ నిబంధనలకు వ్యతిరేకంగా నాలుగు ఐదు అంతస్తులు పక్కా భవనాలు నిర్మించడం జరుగుచున్నది.

సముద్రపు కెరటాలకు ఐదు వందల మీటర్ల దూరంలో ఏ విధమైన శాస్వత నిర్మాణాలు చేపట్టకూడదని సి.ఆర్ జేడ్ నిబంధనలో వుందని. భీమిలి మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు సూరాడ నరసింగరావు తెలిపారు.కానీ ఈ నిర్మాణాలు సముద్రానికి 200 లేదా 300 మీటర్ల దూరంలో నిర్మించడం జరుగుతున్నదని అని అన్నారు. ఇది వరకు ప్రభుత్వ స్థలాలు కొండలు చెరువులు, గెడ్డలు దురాక్రమణాలు జరపగా ఇప్పుడు ఏకంగా సముద్ర తీరాన్ని అక్రమించు కోవడం జరుగుతోందని ముఖ్యంగా చేపల తిమ్మాపురంలో హుదూద్ తుఫాన్ సమయంలో మత్స్యకారులకు నీరు తాగడానికి ఉపయోగ పడే నాలుగు చేతి బోర్‌లను తీసి ఆ ప్రాంతంలో ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు.

ఈ విషయం, పై పలుమార్లు ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని కాగా బోర్‌లను తీసి ఈ ప్రాంతం ప్రభుత్వ భూమి లేదా ప్రైవేట్ భూమి అనే దర్యాప్తును పంచాయతీ అదికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీకోలేదని అన్నారు.

ఈ అక్రమ నిర్మాణాలు నిర్మించు కోవడం వెనుక పంచాయతీ, రెవెన్యూ శాఖ అధికారుల మద్దతు ఉండవచ్చునని అనుమానం ఉందని అన్నారు. వెంటనే విచారణ చేసి ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మినీ అంగన్వాడీ వర్కర్లకు అదనపు గౌరవ వేతనం ఇవ్వాలి

## అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిత



పెందుర్తి : మినీ కేంద్రాల అంగన్వాడీ వర్కర్లకు జివో నెంబరు 27 ప్రకారం జూలై 2013 నుంచి మార్చి 2015 వరకు రావాల్సి అదనపు గౌరవ వేతనం విడుదలకు కృషి చేయాలని అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిత డిమాండ్ చేశారు. మంగళవారం పెందుర్తి సిడిపివోకి ఈ మేరకు జిఒ నకలును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 25 ప్రాజెక్టులలో 1365 మినీ అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. సుమారు 80 శాతం మందికి మీ గౌరవ వేతనం అందకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి ఆయా పని , టీచర్ పని, చేస్తున్న ఈ అంగన్వాడీ వర్కర్లకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలోని వి. మాడుగుల, భీమిలి తదితర ప్రాజెక్టులులో మినీ కేంద్రంలో పనిచేస్తున్న వర్కర్లకు పంపిణీ చేశారు అని తెలియజేశారు. మెయిన్ కేంద్రాలతో పాటు, మినీ కేంద్రాలకు సమాన వేతనం చెల్లించాలని రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఐసిడిఎస్ ప్రత్యేక కమీషనర్‌కు తమ సంఘం వినతి ఇచ్చింద న్నారు. జిఒ నెంబరు 33 ద్వారా పంచాయతీ కార్యదర్శులకు సీమంతాలు చేసే అధికారాన్ని ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు లీడర్లు వెంకటలక్ష్మి కామేశ్వరి సంఘం జిల్లా అధ్యక్షులు ఎం అప్పలరాజు మీనీ కేంద్రాల వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి పనలతో రైతులకు కష్టాలు

రావికమతం : ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు రైతులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఖరీప్ సీజన్ ప్రారంభంలో నారు పోతల సమయంలో వర్షాలు బాగా కురవడంతో విత్తనాలు దున్నిపోసే వీలు లేకపోవడంతో కూలీల సహాయంతో బురదలోనే నారు పోశారు. తీరా నాట్లు వేశాక ఇప్పటి వరకూ వర్షాలు ముఖం చాటేశాయి. ఫలితంగా వేలాది ఎకరాల్లో వరి పంట నిలువునా ఎండిపోయింది. రిజర్వాయర్లు సైతం ముందెన్నడూ లేని విధంగా ఎండిపోయాయి. రైతును అప్పుల్లో ముంచాయి. కాగా అక్కడక్కడ గెడ్డలు, చెరువు అడుగుభాగాల్లో ఉన్న కొద్దిపాటి నీటిని నీటి ఇంజన్ల సహాయంతో తడులు వేసుకొని ఎలాగో పంటను కాపాడుకున్నారు. అక్కడక్కడ రైతులు మూడు రోజుల క్రితం కోతలు కోయగా శుక్రవారం, శనివారంలో వర్షం కురిసింది. దీందో వరి పనలు పూర్తిగా తడిచిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. తడిసిన పనలను గట్టుపై ఆరబెడుతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి సందేహమేనని తక్షణం కరువు మండలంగా ప్రకటించాలని కోరుతున్నారు.

# తపాల సేవలు పునరుద్ధరించాలి

కొయ్యూరు : తపాల సేవలు లేక యు.చీడిపాలెం వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి దూరంగా ఉన్న యు.చీడిపాలెంకు ఆధునిక సమాచార వ్యవస్థకు అనుగుణంగా తగిన సౌకర్యాలు లేక పంచాయతీ వాసులు నేటికీ తపాలశాఖ మీదే ఆధారపడి ఉన్నారు. ఇంత వరకు తూర్పుగోదావరి జిల్లా వీరవరం బ్రాంచ్ పోస్టాఫీసు ద్వారా సేవలందించేవారు. ఉత్తరాలను నిత్యం బట్వాడా చేశారు. అయితే ఇటీవల తపాలా సేవలను నిలుపుదల చేశారు. గ్రామానికి తపాలా సేవలను పునరుద్దరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మండల సమావేశం వాయిదా

కొయ్యూరు : మావోయిస్టుల బంద్ కారణంగా మంగళవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపిడిఒ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల బంద్ నేపథ్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశామన్నారు. తిరిగి ఈ నెల 26న నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# ఘనంగా మహా రుద్రాభిషేకం



భీమునిపట్నం: అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంప తులు ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు స్వామి జ్ఞాన ప్రసన్న నిర్వహించిన మహా రుద్రాభిషేకం మహా భస్మాభిషేకం మహా దేవునికి ప్రీతికరమైన డమరుకం , శంఖం వంటి వాద్యాలతో హర హర మహాదేవ శంభో శంకర నమశ్శివాయ అంటూ శివ పంచాక్షరితో ఎనిమిది అడుగుల మృత్తిక శివలింగమునకు సుమారు 50 మంది నాగ సాధువులు అభిషేకం చేశారు. దీనికి ముందు రెండు వేల లీటర్ల నీరు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం పసుపు, కుంకుమ, గంధం, చందనం, క్షీరాన్నం, నవధాన్యాలు, లక్ష రుద్రాక్షలు 250 రకాల పూజా ద్రవ్యాలతో 60 రకాల పూలతో, పండ్లరసాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం చితాభస్మంతో లింగానికి మహా భస్మాభిషేకం నిర్వహించారు. అఖరుగా అష్టోత్తర పూజ, ధూప నైవేద్యాలతో ముగించారు. నర్మదా, వారణాసిల నుంచి తీసుకువచ్చిన శివలింగాలకు భక్తులు అభిషేకం చేసుకునే ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 200 మంది వరకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సహాయ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంటా శ్రీనివాసరావు, సిహెచ్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు బండారు సత్య నారాయణ, పి. గణబాబు, పంచకర్ల రమేష్ బాబు, పీలా గోవింద్, వైఎస్ఆర్ సీపీ శాసనసభా పక్షపు నాయకుడు బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, మాజీ ఎంఎల్ఏ లు అప్పల నరసింహరాజు, కర్రి సీతారాం, వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకునేందుకే గ్రామదర్శి గ్రామ వికాసం

## యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల




యలమంచిలి రూరల్ : తెలుగు దేశం పార్టీ చేపట్టిన గ్రామ దర్శిని- గ్రామ వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా తెలుగు దేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు యలమంచిలి మున్సి పాలిటీలోని 11, 12 వార్డుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంలో డ్వాక్రా సంఘాలు (మహిళలు) ఆద్వర్యంలో జరిగిన అడ పడుచులకు చంద్రన్న పసుపు-కుంకుమ ( డ్వాక్రా పెట్టిబడి నిధి) ద్వారా ఒక్కొక్క సభ్యురాలుకి రూ 2,000 ఇచ్చిన సందర్భంగా స్టిక్కర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డుల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ వార్డుల్లో సమస్య లను పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. అన్ని విధాలా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నా మన్నారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపాలిటీ కమిషనర్, వైస్ చైర్మన్ సంబా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టాశ్రీను, మాజీ జడ్పిటిసి సభ్యులు ఆడారి చిన్న , 11, 12వ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుల పింఛను దరఖాస్తు గడువు పెంచాలి

రోలుగుంట : తమకు ప్రభుత్వం మంజూరు చేసిన పింఛను కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని డప్పు కళాకారుల అప్పారావు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ దరఖాస్తు గడువు ఈ నెల 19వ వరకూ మాత్రమే విధించడం వల్ల ఎంతో మంది దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. సోమవారంతో గడువు ముగిసిందన్నారు. గడువు పెంచాలని కోరారు.

# ఘనంగా గణేష్ జన్మదిన వేడుకలు



నాతవరం : నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రం పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, బిసి సెల్ అధ్యక్షులు వరహాలబాబు, వెన్నలపాలెం బూత్ కమిటీ ఇన్‌చార్జ్ బండారు నాయుడు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కంటే సీతారాం మిన్న

## కశింకోట క్రీడాకారిణుల కితాబు



అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ కంటే జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఎంతో గొప్పవారని కశింకోటకు చెందిన క్రీడాకారిణులు కొనియాడారు. త్వరలో నేపాల్ లో జరిగే కరాటే చాంపియన్ షిప్ ఒకాడో పోటీలకు హాజరవుతున్న జ్ఞానేశ్వరి, రమ్యశ్రీ అనే ఇద్దరు క్రీడాకారిణులు కొద్ది రోజుల క్రితం సీతారాం ను కలిసి తమ ఇబ్బందులను తెలిపారు. నేపాల్ వెళ్లేందుకు సాయం కోరారు. అడిగినదే తడువుగా సీతారాం సాయం చేసేం దుకు అంగీకరించారు. సోమవారం సాయంత్రం పట్టణంలొని పార్టి కార్యాలయంలొ ఇరువురికీ కలిపి మొత్తం 30 వేల రూపాయలు నగదు అందజేశారు. అనంతరం భావోద్వేగంతో సదరు క్రీడాకారి ణులు మాట్లాడుతూ రెండు నెలల నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యే వద్దకు ఎన్ని సార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయిం దన్నారు. ఎలాంటి అధికారం లేక పోయినా తమ వంటి ఔత్సాహిక క్రీడాకారు లను సీతారాం ప్రోత్సాహించిన తీరు ఎన్నటికీ మరువ లేనిదని చెప్పారు. అనం తరం సీతారాం మాట్లా డుతూ కశిం కోటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారం భోత్సవ సమయంలో ఈ విషయం తన ద ృష్టికి వచ్చిందని తెలిపారు. తనకు వీలైన సాయం తాను చేశానని, నియోజకవర్గంలో ఉన్న సహృదయులంతా ఈ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయ కులు కాండ్రేగుల సునీల్, ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, వెల్లంకి గోవిందు, శ్రీను, నిమ్మదల సురేష్ రంగా, మళ్ల రాజా పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం : నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నర్సీపట్నంలోని రామారావుపేటలో నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ ఇంటి వద్ద వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. వృద్దులకు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పండ్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, గుడిబండ నాగేశ్వరరావు, ఎండి.బాషా, ఆరుగొల్లు రాజుబాబు, గుడివాడ పృద్వీ, భేతిరెడ్డి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టల స్పోర్ట్స్ అసోసియేషన్

## రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షునిగా సోడిశెట్టి దుర్గారావు

## - అట్టహాసంగా పదవీ ప్రమాణ స్వీకారం





విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టల స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షునిగా సోడిశెట్టి దుర్గారావులు ఎన్నికయ్యారు. గత నెల రాష్ట్ర కమిటీని ఏర్పాటుచేసుకొని కర్నూలులో గల అహోబిళంలో పదవీప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి విజయవాడలో రాష్ట్ర కార్యవర్గం తొలిసారిగా సమావేశం అయింది.

ఈ సందర్భం గా మంగళవారం నుంచి నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. 13 జిల్లాలకు ప్రాధాన్యత కల్పించి పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటుచేశారు. ఈ మేరకు గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు ఎస్. దుర్గారావులు మాట్లాడుతూ నిరంతరం పనిఒత్తిడితో వుండే జర్నలిస్టులకు ఆటవిడుపును కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రస్థాయిలో ఈ స్పోర్ట్సకమిటీని ఏర్పాటుచేశామన్నారు. క్రీడల వల్ల జర్నలిస్టులకు మానసిక ప్రశాంతతతో పాటు శరీర దారుఢ్యాన్ని కాపాడుకొనేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన విజయ్‌కుమార్‌ను, కోశాధికారిగా చిత్తూరు జిల్లాకు చెందిన రెడ్డప్పతో పాటు అన్ని జిల్లాలకు తగు రీతిలో ప్రాధాన్యం కల్పించామని వివరించారు.

నూతన కమిటీని పలువురు ప్రముఖులు, జర్నలిస్టు సంఘాల నేతలు, పలువురు జర్నలిస్టులు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం : గౌరవ అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు, (విశాఖపట్నం), అధ్యక్షులుగా సోడిశెట్టి దుర్గారావు (విశాఖపట్నం), ప్రధాన కార్యదర్శిగా కొనమనేని విజయ్‌కుమార్ (అనంతపురం) కోశాధికారిగా తలారి రెడ్డప్ప (తిరుపతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా బి. శ్రీనాథ్‌రెడ్డి (కడప), వి. శ్రీనువాసరావు (గుంటూరు), ఉపాధ్యక్షులుగా ఓబులమ్ జయప్రసాద్ (కర్నూలు), సురేందర్ రెడ్డి (చిత్తూరు), చిట్టిబోయిన రామకృష్ణరాజు (ఏలూరు), కె. వేణుగోపాల్ (శ్రీకాకుళం), కార్యదర్శులుగా ఎం. శివశంకరయ్య (చిత్తూరు), కుమ్మరి మధుసుధాకర్ (కర్నూలు), దారం నవీన్ కుమార్ (విజయవాడ), పాలచర్ల రవీంద్రనాథ్ (తూర్పుగోదావరి), జాయింట్ సెక్రటరీలుగా విశ్వబ్రాహ్మణ జగదీష్ (అనంతపురం), కొనేరు క్రాంతికుమార్ (అమరావతి), బయ్యారపు శ్రీనివాసరావు (గుంటూరు), పోతప్ప శివమూర్తి (రేణిగుంట), కార్యవర్గసభ్యులుగా భేరి చిన్నారావు (శ్రీకాకుళం), బోగెల శ్రీనివాసరావు (విజయనగరం), దొండా గిరిబాబు (విశాఖపట్నం), మట్టపర్తి శ్రీనువాస్ (తూర్పు గోదావరి), మోడియం ప్రసాద్ (పశ్చిమ గోదావరి), కరీమ్ (కృష్ణా), తాడిపల్లి రత్నాకర్ (అమరావతి), కె. రామకృష్ణ (గుంటూరు), పాల శ్రావణ్‌కుమార్ (నెల్లూరు), పి. సురేందర్‌బాబు (చిత్తూరు), చల్లా సునీల్‌కుమార్ (కడప), బోయ మోహన్ (కర్నూలు), వేములేటి వెంకటరెడ్డి (అనంతపురం), అజయ్ ఇండియన్, పి.ఆర్.ఓ. గా ఎం.ఎస్.ఆర్. ప్రసాద్ (విశాఖపట్నం), సలహాదారులుగా మోషస్‌బాబు పోలిమెట్ల (కాకినాడ), చంద్రశేఖర్ గుడిపాటి (అనంతపురం), ఎస్.కె. అబ్దుల్లా (నెల్లూరు)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# విజయభాను

## సంపాదకీయం

## ఫేక్ న్యూస్‌తో వైరాలు

సామాజిక మాధ్యమాల్లో బోగస్ వార్తలపై బీబీసీ చేసిన పరిశోధన భీతిగొలిపే విషయాలను బయటపెట్టింది. జాతీయవాదం, దేశభక్తి పేరుతో బోగస్ వార్తలు యథేచ్ఛగా ప్రచారమవుతూ విస్తరిస్తూ యువతను తీవ్రస్థాయిలో ప్రభావితం చేస్తున్నాయని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని కెన్యా, నైజీరియాతోపాటు భారత్‌లో బీబీసీ వరల్డ్ సర్వీస్ గ్రూప్ బియాండ్ ది ఫేక్ న్యూస్ పేరిట చేసిన అధ్యయనంలో అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. బీబీసీ 16వేల ట్విటర్ ఖాతాలు, 3,200 ఫేస్‌బుక్ సమాచారాల ఆధారంగా అధ్యయనం చేసి బోగస్ వార్తల ప్రమాదాన్ని ప్రపంచానికి తెలియజెప్పింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టే ఈ బోగస్ (అసత్య) సమాచారాల మూలంగానే జాతి సమూహాల మధ్య వైరాలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ బోగస్ వార్తల విషయం, ప్రపం చవ్యాప్తంగా వాటి ప్రభావం గురించి విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఈ క్రమంలోనే టీవీ, రేడియోతో పాటు డిజిటల్ విప్లవం కారణంగా అందుబాటులోకి వచ్చిన సామాజిక మాధ్యమం లో వార్తల పేరిట చెలామణి అవుతున్న బోగస్ వార్తల ప్రమాదంపై ఆందోళన వ్యక్తమవుతున్న ది. బోగస్ వార్తలపై చర్చ జరుగటమే కాదు, కట్టడి అవసరాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలు గుర్తించటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమాలను అతి ఎక్కువగా వినియోగిస్తున్న వారిలో చైనా తర్వాత భారతదేశమే ద్వితీయ స్థానంలో ఉన్నది. ఇటీవలికాలంలో విస్తృతంగా వినియోగంలోకి వచ్చిన స్మార్ట్‌ఫోన్ల వినియోగం కారణంగా సామాజిక మాధ్యమం అందరికీ అందుబాటులోకి రావటమే కాకుండా, అతి బలీయమైన శక్తిగా రూపొందింది. ఈ నేపథ్యంలోనే దేశంలోనూ ప్రధాన పార్టీలన్నీ సామాజిక మాధ్యమాలను తమకు అనుకూలంగా వినియోగించుకునేందుకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకున్న తీరు కనిపిస్తున్నది. 2018 మార్చి వరకు భారత్‌లో దాదాపు ఐదు కోట్ల మంది ఈ సేవలను వినియోగిస్తున్నట్లు తేలింది. అమెరికా కన్నా భారత్‌లోనే స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడుతున్న తీరు సామాజిక మాధ్యమాల విస్తరణకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. సామాజిక మాధ్యమం ప్రజల ఆలోచనా ధోరణులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వైనం కనిపిస్తున్న ది. అదే సమయంలో కొందరు జాతీయవాద సందేశాలున్న వార్తలను షేర్ చేయటాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నారు. సోషల్ మీడియా లో బోగస్ వార్తలు వ్యాప్తి చేస్తున్న గ్రూపులకు, ప్రధాని మోదీ మద్దతుదారులకు మధ్య సంబంధమున్నదని బీబీసీ పేర్కొనటం గమనించాల్సి న అంశం. అలాగే బోగస్ వార్తలను వ్యాప్తి చేయటంలో ట్విటర్‌లోని హిందుత్వ గ్రూపులు వామపక్ష భావజాలమున్న వారికన్నా ఎక్కువ సమన్వయంతో పనిచేస్తుండటం గమనార్హం. బోగస్ వార్తలు సాధారణంగా నిజానికి, అబద్ధానికి మధ్య ఉన్న సన్నని విభజన రేఖను మాయం చేస్తున్న వైనం కనిపిస్తున్నది. బోగస్ వార్తలు అబద్ధాలను నిజాలుగా భ్రమింపజేస్తున్నాయి. జాతీయత, దేశభక్తి పేర భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇలాంటి బోగస్ వార్తల ప్రచారం మూలంగానే ఇటీవలి కాలంలో మూక హత్యలు పెచ్చరిల్లాయి. పిల్లలను కిడ్నాప్ చేసే ముఠాలు తిరుగుతున్నాయనీ, పిల్లలకు మత్తుమందు ఇచ్చి అపహరిస్తున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమైంది. ఈ నేపథ్యంలోనే ఆ మధ్య నాందేడ్‌లో ఓ ఔత్సాహికుడు తన పుట్టిన రోజున పిల్లలకు మిఠాయిలు పంచిపెడుతున్నప్పుడు, అతడిని కిడ్నాపర్‌గా అనుమానపడి రాళ్లతో కొట్టిచంపిన వైనం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. గో రక్షకుల పేరిట, గో మాంసం పేరిట జరిగిన హత్యలు ఆ కోవలోనివేననేది మరువరాదు. రెండేండ్ల కిందటి దాకా ఫేక్ న్యూస్ అనేది పెద్ద విషయంగా ప్రచారంలోకి రాలేదు. ఇవ్వాళ ప్రజాస్వామ్యానికే అతిపెద్ద ప్రమాదంగా పరిగణించే స్థితి వచ్చింది. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సోషల్ మీడియా తీవ్రంగా ప్రభావితం చేసి అభ్యర్థుల జయాపజయాలను శాసించిందన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోంచే సామాజిక మాధ్యమాల్లో బోగస్ వార్తల కట్టడికి ఆయా సంస్థల అధిపతులను నిలదీసినప్పుడు వారంతా కట్టె ఇరుగకుండ, పాము చావకుండా అన్న చందాన సమాధానమిచ్చారు. ఫేక్ న్యూస్‌ను కట్టడి చేస్తామని ట్విటర్ చెబితే, ఫేస్‌బుక్ అలాంటి వాటిని గుర్తిస్తే తొలిగిస్తామని చెప్పుకొచ్చింది.



ప్రభుత్వ మహిళలు మరియు పిల్లల శాఖ గ్రంధాలయం మురళీనగర్ లో గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ శాఖ చైర్మెన్,డైరెక్టర్,రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యుడు శ్రీ కేశలి అప్పారావు,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారామ్.మరియు కళింగ రాజ్యం గ్రూప్ అడ్మిన్.శ్రీ బొద్దెపల్లి పాపారఒ తెదేపా నాయకుడు సనపల వర్రపసాద్.మానవ సేవే మాధవ సేవఅసొసియెషన్ అధ్యక్షుడు,రామన్న,ఉపాధ్యక్షుడు భానుప్రకాష్ మరియు లైబ్రెరియన్ సూర్యకళ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తరంలో రావాలి జగన్-కావాలి జగన్



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజవర్గం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా 14 వ వార్డులో వార్డు కమిటి,బూత్ కన్వీనర్ మరియు బూత్ కమిటి సభ్యులుతో మీటింగ్ నిర్వహించి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మన వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల హామీలను మరియు ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం ప్రాముఖ్యతను వారికి వివరిస్తున్న మన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి, జి.వి.రమణ రెడ్డి,నంభళ్ళ. ఈశ్వరరావు,ఎస్.పద్మ రెడ్డి,కె.చిన్నా, ఎస్.సురేష్ కుమార్,రవి కుమార్,సీతా కుమారి,ఎన్.బాబ్జీ రెడ్డి,నిర్మల,రాధ,శ్రీరామ్ మూర్తి,జి.శంకర్ రెడ్డి,వై.వి.రెడ్డి,సీనియర్ నాయకులు,బూత్ కన్వీనర్లు, సభ్యులు, కార్యకర్తలు,పెద్దయెత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన మాధవధార



మాధవధార : పవిత్ర పుణ్యస్థలం, మాధవస్వామి, వేణుగోపాలస్వామి కొలువైఉన్న మాధవధార ప్రాంతం మంగళవారం అయ్యప్ప శరణు ఘోషతో మారు మోగింది. స్థానిక 39వ వార్డులోని మాధవస్వామి కల్యాణ మండపం ప్రాంతంలో భారీ అంబలంపూజ బమ్మిడి సంతోష్ కుమార్ (టీసీ బాయ్) ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప పీఠాన్ని అంగరంగ వైభవంగా అలంకరించి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప భక్తులు శరణు ఘోషతో పులకించిపోయారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ముఖ్య అతిధిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ యువత భక్తిభావంతో మెలగాలని, కార్తీక మాసంలో ఇటువంటి దైవ కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబాల రాజేష్ (పెద్ద) మరియు గ్రామస్తులు, వివిధ దీక్షాధారులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం చేశారు.

## కవి సమయం

### ప్రేమను ప్రేమతో బ్రతికించండి

గెలిచినప్పుడు 'జ్ఞాపకాలు' మిగులుతాయి!  
ఓడినప్పుడు 'అనుభవాలు' మిగులుతాయి!  
కాని, గెలుస్తామో, ఓడుతామో తెలియని,  
'ప్రేమలో' పడితే కన్నీళ్ళే మిగులుతాయి!  
తెలియని బంధం, తెలివిగా చుట్టుకుంటుంది!  
అందాన్నిఆరాదించాలేగాని, అనుభవించడానికి చూడకూడదు!  
ఆడదాని మనసు అరిటాకువంటిది!  
'ప్రేమ' మనస్సులో ఒక్కసారే పుడుతుంది!  
'ప్రేమ' ప్రేమను గెలిపిస్తుందంటారు!  
నిస్వార్థమైన ప్రేమలు నిలువుటద్దాలకు సాక్ష్యాలు!  
మగవాళ్ళ ప్రేమలో స్వార్థము ఉంటుంది!  
ఆడదాని ప్రేమ స్వార్ధరహితంగా ఉంటుంది!  
అందుకే ప్రేమ సాగరములో మునిగే,  
యువతీ యువకుల్లారా!  
మిమ్మల్ని మీరు 'ప్రేమ' ముసుగుల్లో మునిగిపోకుండా,  
'ప్రేమ'ను 'ప్రేమతో' బ్రతికించండి!

రచయిత : వేగి నూకరాజు

## పంచాంగం

మాసం : కార్తీక; త్రయోదశి మ.12.38; అశ్విని సా.6.05; మ.వ.1.57ల 3.36; రా.తె.వ.3.45ల 5.22.

బుధవారం 21-11-2018

**మేషం** : ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

**మిథునం** : ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి.

**కర్కాటకం** : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతత్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతత్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం** : ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.

# దుర్గంధంలో దక్షిణం

- ప్రజారోగ్యంపై పాలకుల నిర్లక్ష్యం
- కనీస సౌకర్యాల లేమితో అల్లాడుతన్న ప్రజానీకం
- 31వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్‌లో డాక్టర్ పీవీఆర్



దొండపర్తి : విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని మురికి వాడల ప్రాంతాల్లో కాలవలు, డ్రైనేజీలు పూడికలతో నిండిపోయి ఎక్కడి చెత్త అక్కడే వుండిపోవడంతో దుర్గంధభరితంలో వందలాది కుటుంబాల వారు వివిధ వ్యాధుల బారిన పడుతున్నారని దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పాలనా విధానాలపై విమర్శించారు. మంగళవారం గ్రేటర్ విశాఖ 31వ వార్డులో వార్డు అధ్యక్షుడు జుబేర్ ఆధ్వర్యంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా వార్డులోని 9, 11 బూత్ ఏరియాలలో ఎరుకమాంబ గుడి వెనుక ప్రాంతం చాకలి వీధి, టిఎస్ఎన్ కాలనీలలో గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలుపై అవగాహన పెంపొందించారు. ఇంటింటికీ వెళ్లి రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే రాజన్న రాజ్య స్థాపన కోసం జగనన్న ప్రవేశపెట్టే ఈ తొమ్మిది సంక్షేమ పథకాలే భావితరాలకు భరోసాగా నిలుస్తాయని డాక్టర్ పివీఆర్ ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యే విధంగా విపులంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పివీఆర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా అవతరించిన ఈ మహానగరంలో మురికి వాడలు అధికంగా ఉన్న దక్షిణ నియోజకవర్గంలో ప్రజారోగ్య పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఎటుచూచినా దుర్గంభరితంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని ప్రజారోగ్యంపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా దక్షిణం పల్లపు ప్రాంతం కావడంతో మురికి కాలువలు, డ్రైనేజీలు ఈ ప్రాంతంగుండా ప్రవహిస్తున్నాయి. కాలవలలో పూడికలు ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో అవి పేరుకుపోయి మురుగునీరు పారకుండా దుర్గంధభూయిష్టం కావడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు వివిధ రకాల వ్యాధులను కలగజేసు ్తన్నాయన్నారు. పాలకులు ప్రజావసరాలను మరచి స్వీయ వ్యాపారాలలో నిమగ్నమై అవినీతి ఆరోపణలలో మునిగితేలుతున్నారని విమర్శించారు. ప్రజారోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ భారీ హోర్డింగులు, ఫెక్సీలలో తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని డాక్టర్ పీవీఆర్ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జుబేర్, మహిళా అధ్యక్షురాలు నాగమణి, అక్బర్, ఎస్సీ సెల్ నాయకుడు బోణి దేవ, అక్బర్, గౌరీశంకర్, గణేష్, వెంకటేష్, ఆదివిష్ణు, బుజ్జి, కనకల ఈశ్వర్, అడపా శివ, గంపా భాను, మైఖేల్ రాజు, యాసిన్, సుబ్బిరెడ్డి మరియు అధికసంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

## జిల్లా సహాధ్యక్షులుగా ఎస్ రాంబాబు ఎంపిక పట్ల యుటిఎఫ్ హర్షం



అనంతగిరి : ఇటీవల కాలంలో యు టి ఎఫ్ ఐటీడీఏ కార్యవర్గంలో కన్వీనర్ గా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ నిబద్ధతతో సమస్యలు పరిష్కారము చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు అనగా యు టి పొందుతూ వచ్చిన శెట్టి రాంబాబు గారికి ఇటీవల జరిగిన జిల్లా నూతన కార్యవర్గ సహాధ్యక్షులు గా ఎంపిక కావడంతో యు పిఎఫ్ అనంతగిరి అధ్యక్షులు బాలకృష్ణ పి ప్రధాన కార్యదర్శి న రాజి మల్లేశ్వరరావు మరియు యుటిఎఫ్ బృందం హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాంబాబు గారు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గం నమ్మకముతో నాకిచ్చిన బాధ్యతలు అంకిత భావంతో నిబద్ధత పారదర్శకత తో ముందుకు సాగుతానని నా మీద పెట్టిన బాధ్యతను వమ్ముచేయకుండా అందరి తో సమన్వయపరిచి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అనంతగిరి యుటిఎఫ్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొర్రాబెడ్డలో పాఠశాల భవనం నిర్మించాలి

అరకులోయ : అరకులోయ మండలం గన్నెల పంచాయతీ బొర్రబేడ్డ మండల పరిషత్ పాఠశాల భవనం నిర్మించాలని సి.పి.ఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లో.సురేంద్ర డిమాండ్ చేశారు. 2014లో 13 లక్షల నిధులు మంజూరూ అయిన పాఠశాల భవనం నిర్మించలేక పోవటం వల్ల నిధులు వెనక్కు మళ్లింది కాబట్టి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఈ పాఠశాల భవనం నిర్మించాలని సి.పి.ఎమ్ నాయకులు మరియు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



**ఈనెల 15 నుండి జరుపుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం జోన్ వన్ స్ట్రైక్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మధురవాడ జోన్‌లో గల జివియంసి ఆవరణలో ఉన్న అంబేద్కం బొమ్మకు సభ్యులు దండ వేసి, నల్లబ్యాడ్జీలతో శాంతియుత నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరారెడ్డి, గొంప చంద్రమౌళి, సాధురావు, వీరభద్రరావు, పియస్.ప్రసాద్, పిల్లా సూరిబాబు, యన్.అప్పలమూర్తి, నూకరాజు, పోతిన సత్యనారాయణ, నరసింగరావు, అశ్వనీకుమార్, రమణ పాల్గొన్నారు. అన్ని జోన్ల సమ్మె సమన్వయకమిటీలు పెద్దఎత్తున కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.**

## గౌరీ పరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి : మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ను పట్టణంలోని జనసేన కార్యాలయంలో మంగళవారం జనసేన నాయకులు కొణతాల సీతారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోరిక మేరకు దాదాపు లక్ష రూపాయల ఖర్చుతో తప్పిట గుళ్ళు, కోలాటాలు, సౌండ్ సిస్టమ్ ను సొంత నిధులతో ఏర్పాటు చేసేందుకు హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో గ్రామానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికే తమ గ్రామంలో సీతారాం తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని, ఇప్పుడు ఉత్సవ నిర్వాహణకు మరో సారి పెద్ద ఎత్తున సాయం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దిబ్బపాలెం గ్రామ పెద్దలు కాంద్రేగుల సూర్యారావు, ఆళ్ల లక్ష్మణ రావు, పేరపు రమణ. చదరం నాగేశ్వరరావు, మళ్ల వెంకట రామయ్య, యల్లపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఇంటింటికి నవరత్నాలు కరపత్రాలు పంపిణీ



విశాఖపట్నం : 3వవార్డు పరిధిలో చినగదిలి సాయిబాబా కొండ ప్రాంతంలో నవరత్నాలు కార్యక్రమం తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి వెళ్ళి నవరత్నాలు కరపత్రంను ప్రజలకు అందజేశారు. 9 పథకా లతో కూడిన అంశాలను ప్రజలకు అందజేశారు. రెండుసార్లు ఓటమి చెందిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గం సమస్యలను పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని కోరారు. ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తాని కోరారు. ప్రజలు సమస్యలు పరిష్కరించుకోని టీడీపీ ప్రభుత్వంను గద్దె దింపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పతివాడ కనకరాజు, గొలగాని శ్రీను, సురేష్, రమణ, కమల్, చిట్టిబాబు, రమేష్, ఏపి నాయుడు, కనకరాజు, పట్టాభి, శేఖర్, వినోద్, జహీర్, ఆలీ, పీతల సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న శంకరమఠంలో వేదసభ

విశాఖపట్నం : ద్వారకానగర్ శంకర మఠంలో ముష్టి పురుషోత్తమ అవధాని వేద శాస్త్ర ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం ట్రస్ట్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ట్రస్టీలు ఎం.వెంకటేశ్వర ఘనాపాటి, ఎం. భీమ శంకర శాస్త్రిల సారథ్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు శంకరమఠంలో గల ఫంక్షన్ హాల్‌లో ముష్టి పురుషోత్తమ అవధాని వేద శాస్త్ర ట్రస్ట్ 14వ వార్షికోత్సవం మరియు వేద సభ జరుగనుంది.

ఈ వేదసభలో రాష్ట్ర స్థాయి వేద పండితులు చిర్రావూరి శ్రీరామశర్మ మరియు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ విశ్రాంతాచార్యులు వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, అక్కుపట్ల శర్మ తదితరులు పాల్గొని విశ్వ శ్రేయస్సును ఆకాం క్షిస్తూ వేదసభను నిర్వహిస్తారు. దీనికి ముందుగా విఘ్నేశ్వర పూజ, సూర్య నమ స్కారాలు, మహాన్యాసపూర్వక రుద్రాభి షేకం, ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి.

ఈ వేదసభలో వేద పండితుల సమక్షములో సామూహికంగా చతుర్వేద పారాయణమును నిర్వహించెదరు. కావున విశాఖ వాసులెల్లరు పై కార్యక్రమంలో పాల్గొని వేదసభను జయప్రదం చేయ వలసిందిగా కోరుతున్నాము.

## గ్రంధాలయం జ్ఞాన వాహిని

### ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

### రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్

ఆంధ్రా యూనివర్శిటీ : గ్రంధాలయం జ్ఞాన వాహినిగా నిలుస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథిగృహంలో వెబ్‌ఆఫ్‌సైన్స్‌పై ప్రత్యేక సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడానికి గ్రంధాలయం ఎంతో ఉపయుక్తంగా నిలచేదన్నారు. నేడు గ్రంధాలయాలు కేవలం రీడింగ్ రూమ్‌లుగా మారిపోతున్నాయన్నారు. పరిశోధకులు తమకు అవసరమైన సమాచారాన్ని పొందడానికి పూర్తిస్థాయిలో వెబ్‌పై ఆధారపడటం సరికాదన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంధాలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో గ్రంధాలయం చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య కె.విశ్వేస్వర రావు, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్, ఎంపవర్ మెంట్ ఎన్ఐఎస్‌డి డిప్యూటి డైరెక్టర్ ఎం.సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారికి యోగ్యతా పత్రాలను ప్రధానం చేశారు.

## శ్రీకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమం



సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్‌పిపిసి, సింహాద్రి శ్రీకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, విశాఖపట్నంతో కలిసి మంగళవారం కాలపాక గ్రామంలో పరవాడ మండలంలో సమగ్ర కన్ను స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించాయి. ఈ శిబిరంను పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తిని ఎన్‌టిపిసి, సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజన్ అరుప్రత్రాన్ మైత్రి ఆగస్టులో ప్రారంభించారు. వివిధ కంటి సంబంధిత సమస్యలకు 300 మంది రోగులు నమోదు చేశారు. కాటరాక్ట్ శస్త్ర చికిత్సకు 55 కేసులు మరియు దాదాపు 150మంది రోగులకు కంటి చూపును సూచించారు. శంకర్ ఐ ఫౌండేషన్ హాస్పిటల్, నాయుడుతోట, ఎన్టీపీసీలు, సిమాద్రీలు ఉచితంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఎన్‌టిపిసి, సింహాద్రి యొక్క సిఎస్ఆర్ కార్యకలపాలను ప్రశంసించారు. ఎన్టీపీసీ విస్తరించిన సౌకర్యాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పైల జగన్నాథరావు, అప్పల నాయుడు, స్వాతిమైత్రి, నూకరత్నం, రమేష్, శంకర్ ఫౌండేషన్ ఐ ఆస్పత్రిలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది వున్నారు.

## జాతీయ బాలల ఉత్సవంలో విశాఖ బాలల ప్రతిభ




విశాఖపట్నం : న్యూఢిల్లీలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, బాల భవన్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈనెల 14వతేదీ నుంచి 16వతేదీ వరకు నిర్వహించిన జాతీయ బాలల ఉత్సవంలో నగరానికి చెందిన ఆర్.హెచ్.టీనా, టి.లికేష్‌లు ప్రతిభ కనబరిచారు. విసిఎస్‌పి బాలభవన్ సౌజన్యంతో హాజరైన ఆర్.హెచ్.టీనా (ఎస్ఎఫ్ఎస్ స్కూల్, సీతమ్మధార), టి.లికేష్ (టింపనీ స్కూల్)లు దేశంలో ఖ్యాతినర్జించిన పలువురు రంగస్థల, చిత్రలేఖన నిష్ణాతులు నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఆర్.హెచ్.టీనా ఆంధ్రా సంప్రదాయాన్ని చాటిచెప్పే పలు జానపద నృత్యాలను ప్రదర్శించి పలువురి మన్ననలను అందుకుంది. అదేవిధంగా జాతీయ సమైక్యతను చాటిచెప్పే బహుభాషా నృత్యాన్ని చేసి శభాష్ అనిపించుకుంది. కేంద్ర పాఠశాలల విద్యాశాఖ కార్యదర్శి రీనారే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ ఉత్సవంలో 14 రాష్ట్రాల నుంచి 160మంది ప్రతిభావంతులైన బాలలు హాజరయ్యారని ఆర్.హెచ్.టీనా పేర్కొంది.

స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డిల ప్రోత్సాహంతోనే ఈ ఏడాది రెండు జాతీయ ఉత్సవాల్లో పాల్గొన్నానని టీనా తెలిపింది. ఈ ఉత్సవంలో దంగల్ ఫిల్మ్ ప్రధాన నాయకి బబితతో బాలల చర్చాగోష్టి స్ఫూర్తి దాయకమని లికేష్ పేర్కొన్నాడు. జాతీయ ఉత్స వంలో పాల్గొని తిరిగి విశాఖ వచ్చిన బాలలను జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వరరెడ్డి, వైసిఎస్‌పి బాలభవన్ ఛైర్మన్ ఆచార్య కె.వి.రమణలు అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### సిఐ జి.రామచంద్రరావు

సబ్బవరం : ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐ రామచంద్రరావు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం సబ్బవరం ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాసరాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలుపై విద్యార్ధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అనకాపల్లి సిఐ జి.రామచంద్రరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించండి. భద్రతతో కూడిన ప్రయాణం చేయాలని విద్యార్ధులకు పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాసరాజు మాట్లాడుతూ వాహనాలు కుడివైపు మాత్రమే ఓవర్‌టేక్ చేయవలెను. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



**అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సిఐ రామచంద్రరావు**

ఈ కార్యక్రమంలో వివేకనంద సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనువాసవర్మ, కాలేజి ప్రిన్సిపాల్ చంద్రప్రభ, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖలీలుల్లా షరీఫ్‌కు ఇందిరాగాంధీ నేషనల్ అవార్డు ప్రదానం

విజయనగరం: స్థానిక ఏటికెవ్వస్థాపక అధ్యక్షులు, విరామమెరుగని సేవాతత్పరులు ఎం.డి.ఖలీలుల్లా షరీప్‌కు ప్రతిష్టాత్మకమైన ఇందిరాప్రియదర్శిని అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు యూనివర్శిటీలో సోమవారం రాత్రి జరిగిన ఈ కార&క్రమాన్ని హెల్త్‌కేర్ ఇంటర్ నేషనల్ సంస్థ కేరళ, తమిళనాడు హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తి , ఏ.పి.లోకాయుక్త న్యాయమూర్తి సుభాష్‌రెడ్డి, తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ఇతర అధికార యంత్రాంగం పలు సేవాసంస్థలు పాల్గొన్నాయని ఖలీల్ విజయభాను ప్రతినిధికి చరవాణి ద్వారా తెలిపారు. ఖలీలుల్లా సరీఫ్ ఇంతవరకు అబ్దుల్ కలాం అవార్డు , మహాత్మాగాంధీ అవార్డు, రెడ్ క్రాస్ అవార్డు, ప్రెస్ క్లబ్ నుంచి పాత్రికేయులు ఇచ్చిన ఉత్తమ సేవా అవార్డు, మధర్ థెరీసా అవార్డు ఇలా అనేక అవార్డులను పొందారు. నిత్యం వెలుగు వృద్ధాశ్రమం ద్వారా అనేక మందికి ఆదరిస్తూ , విద్యార్ధులకు ఆర్థిక సాయం , వితంతువులకు వివాహాలు, రక్తదాన, ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాలు ఇత్యాది కార్యక్రమాలను చేపడుతుంటారు.

File No.REV-ULCOSLM(NOC)/303/2018-SA2(ULC2)-VSKPCO

ఎస్.ఎల్.నెం.2163/2018/ సీ.స. — జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, విశాఖపట్నం

తేది: 16/11/2018

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ చింతపల్లి.కృష్ణప్రసాద్ (తండ్రి: రాజు) ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరంభ్యతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము(చ.మీట్) |
| --- | --- | --- |
| దొండపర్తి | 12/2B | 562.70 |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.


G.SRIJANA
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం.

## సముద్రతీరాన రాధాకృష్ణ మహోత్సవాలు

### అత్యంత వైభవంగా జరుపబడును

### - అందరూ ఆహ్వానితులే - భరణికాన రామారావు

సబ్బవరం : సముద్ర తీరాన శ్రీరంగపురం గోకుల్ పార్కు వద్ద ఈనెల 23వ తేదీన శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ మహో త్సవాలు అత్యంత వైభవంగా జరుపబడునని యాదవ సంఘం అధ్యక్షుడు భరణికాన రామారావు ప్రభుత్వ అతిధి గృహంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి శ్రీరంగపురం గోకుల్ పార్కు వద్ద రాధాకృష్ణ మహోత్సవాలు జరుపుతామని ఆయన తెలిపారు. రాధాకృష్ణ మహోత్సవం అంటే ప్రేమతత్వ మన్నారు. 23వతేదీన రాధాకృష్ణ మహోత్సవానికి యాదవులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొల్లి ముత్యాలు, కోన సోమేశ్వరరావు, కె.శ్రీను, పల్ల తాతారావు, ఈపు అప్పలరాజు, పిల్లల అప్పలనాయుడు, గొంప నాయుడు, గొంప సంజీవి తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో కరపత్రికన ప్రదర్శిస్తున్న భరణికాన**

## కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం



విజయనగరం: ప్రముఖ భారతీయ ఆధ్యాత్మిక సంస్థ చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో రింగు రోడ్డులో కార్తీక దీపోత్సవం కన్నుల పండువగా సాగింది. చిన్మయ మిషన్ కడప శాఖకు చెందిన స్వామి తురియానంద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన శరీరంలోని చైతన్యమే దీపమని, ఆ చైతన్యమే ఇంద్రియాల ద్వారా ప్రకటితమవుతుందని, అది వివేకాన్ని, విచక్షణను కలిగిస్తుందని అన్నారు. పాపాలను పరిహారం చేసే శక్తి దీపాలకు ఉందని, అది మమత్వాన్ని హరిస్తుందని, అవిద్యను, అజ్ఞానాన్ని తొలగిస్తుందని, దీప ప్రజ్వలనం వలన మానసికశాంతి, ఆరోగ్యం చేకూరుతుందని, శరదృతువులో చంద్రుడు తన చల్లని కిరణాల ద్వారా ధీశక్తిని ప్రసాదిస్తాడని అన్నారు. స్వామి విజయానంద మాట్లాడుతూ ఆత్మసాక్షాత్కారానికి ప్రతీక అయిన కార్తీకంలో ప్రణవ నాద స్వరూపుడు శివుని పూజించడం శ్రేయోదా యకమని అన్నారు. కార్తీక మాసం శివకేశవులకు ఇరువురికీ ప్రీతి పాత్రమైనదేనని వివరిస్తూ ఒకే వేదికపై శివ కేశవులకు ప్రత్యేక పూజలను గావించారు. ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌కు చెందిన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామికి దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహా చార్యుల అధ్వర్యంలో విష్ణు సహస్రం ఒక వైపు, ఉమారామలింగేశ్వరునికి నమక చమకాలతో పంచామృతాభిషేకాలను వేదికపై మరోవైపు గావించి ప్రజలలో భక్తిప్రపత్తులను కలిగించారు.

ప్రముఖ వ్యాఖ్యాత ఉప ద్రష్ట వరప్రసాద్ అద్భుతమైన వ్యాఖ్యానంతో అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీక్షేత్రమ్ ధర్మకర్త ఉమాదేవి, చిన్మయా మిషన్‌కు చెందిన నీరజ, వాణి తదితరులు పాల్గొన్నారు

## సేవే పరమావధిగా జీవించాలి - ఐవిపి రాజు

విజయనగరం: సేవే పరమావధిగా జీవించాలని తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఐవిపిని పలు స్వచ్ఛంద సంస్థలు సత్కరించాయి. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి, కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

# కానిస్టేబుల్ పరవాడ కృష్ణకు సత్కారం



భీమునిపట్నం: ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక కాబడిన 3700 మంది అథెలిటిక్ పోటీలకు భీమిలి కానిస్టేబుల్ పరవాడ కృష్ణకు 123 వ స్థానంలో ఐరన్ మెన్ గా నిలవడం గర్వకారణమని విశాఖ పోలీస్ కమీష్నర్ మహేష్ చంద్ర లడ్డా అన్నారు. గత అక్టోబర్‌లో ఏడవ తేదీన స్పెయిన్‌లోని బార్సిలోనాలో జరిగిన పోటిల్లో 3.8 కిలో మీటర్ల స్విమింగ్, 180 కిలో మీటర్ల సైక్లింగ్ మరియు 40 కిలో మీటర్ల మారదాన్‌లో పరవాడ కృష్ణ పాల్గొనగా పోటిల్లో పాల్గొనడానికి కావలసిన ఆర్ధిక సహాయం దీవిస్ లేబర్ టిస్ లిమిటెడ్ చిప్పాడ వారు అందించారు. బారతదేశం నుంచి ఈ పోటిల్లో పాల్గొన్న ఏకైక వ్యక్తి పరవాడ కృష్ణ మాత్రమే తన లక్ష్యం పదకొండు గంటల ముప్పయి నిమిషాలలో పూర్తిచేసి 123 వ స్థానం నిలిచిన సందర్భంగా దీవిస్ కంపినిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దీవిస్ లేబర్టిస్ అందించిన సహకారంతో కృష్ణ 123 వ స్థానం సాధించడం ద్వారా ఈ ప్రాంతానికి మరియు పోలీస్ శాఖకు వన్నె తెచ్చాడన్నారు మరెన్నో పోటిల్లో పాల్గొని దేశపతకాన్ని రేపరేపలాడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దీవిస్ డైరెక్టర్ మదుసూదనరావు మాట్లాడుతూ కార్పరేట్ సామాజిక బాద్యత లో భాగంగా క్రీడాకారులను ప్రోత్సాహం ఇస్తున్నామని వారికి కావలిసిన సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. పరవాడ కృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాల కటోర శ్రమ ద్వారా చేసిన సాదన ఫలితం ఇచ్చిందని అన్నారు. తనలోని క్రీడాకారుడుని గుర్తించి సహకరించిన పోలీస్ శాఖకు మరియు ఆర్ధిక సహాయం అందించిన దీవిస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దీవిస్ జనెరాల్ మేనేజర్ ఎస్.దేవెందర్ రావు,ఎం.ఎస్,ఎన్..రావు, కె.సుబ్బారావు,డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.ఎస్.కోటేశ్వరరావు, డి.జీ.పి రవీంద్రబాబు,ఎ.సి.పి.లు కృష్ణవర్మ,నాగేశ్వరరావు, సి .ఐ లు బాలసూర్యా రావు, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన గ్రంధాలయం వారోత్సవాలు



భీమునిపట్నం: భీమిలి గ్రంథాలయం 51వ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భీమిలి ఎ.పి.పి. యరబాల క్రిష్ణవేణి అనిల్ ప్రసాద్ హాజరు అయ్యారు. ఈ వారం రోజుల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటిల్లో గెలుపొందిన వారికి ఎం.పి..పి.క్రిష్ణవేణి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యాల యంలో ముప్పయి శాతం తెలుసుకుంటే మిగతా విజ్ఞానం అంతా గ్రంధాలయాల ద్వారా తెలుసుకోవచ్చని అలాగే విద్యార్థులు నేడు తలవంచుకొని పుస్తకాలు చదివితే అవే భవిష్యత్‌లో మనల్ని తల ఎత్తుకునేలా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి టి.డి.పి డివిజన్ అధ్యక్షులు గంటా.నూకరాజు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, అక్రమాని రామునాయిడు, ఎస్.గౌరీ శంకర్ శాస్త్రి, విశ్రాంతి ఉపాద్యాయులు కె.ఎ.స్.ఆర్.కృష్ణారావు, వి.నాగ మణి, గ్రందాలయ అదికారి బి.వి.ఎస్. అప్పారావు, వి.కొండబాబు ,ఎం.షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం



విశాఖపట్నం: మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం, ప్లాన్ ఇంటర్‌నేషనల్ స్రవంతి స్వచ్ఛంద సంస్థ, మరియు చైల్డ్‌లైన్-1098 వారి సౌజన్యంతో ఈ నెల 14 నుండి 20వ తేదీవరకు బాలల దినోత్సవ వారోత్సవాలు జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంతర్జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, లాలం భవానిభాస్కర్ మాట్లాడుతూ పిల్లల హక్కులు, పౌష్టికాహారం, నైతిక విలువలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఎటువంటి సమస్యలున్నా 1098కు సంప్రదించాలన్నారు. బాలల రక్షణ దృష్ట్యా స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు చాలా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ గంటా హైమావతి మాట్లాడుతూ పిల్లలకు వారి అవసరాలను గుర్తించి అవి మాత్రమే అందచే యాలన్నారు. చదువు మద్యలో ఆపేసిన వారిని గుర్తించి వారిని మరలా పాఠశాలలో చేర్పించా లని బాలల హక్కులను కాపాడల న్నారు. ఈ కార్యక్రమంలో ఎ. సిరి జాయింట్ కలక్టర్-2 మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్లాన్ ఇంటర్‌నేషనల్, స్రవంతి సంస్థ సెక్రటరీ కె.కపార్థి, జిల్లా పర్యవేక్షణ అధికారి పి. త్రినాధరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ. సత్యనారాయణ, డేవిడ్‌రాజు, కో ఆర్డినేటర్ జాన్ పీటర్స్, కో ఆర్డినేటర్, చైల్డ్ లైన్-1098, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది మమత, ఆనంద్, మనోహర్, స్రవంతి, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది సిహెచ్ అప్పలనాయుడు, కో ఆర్డినేటర్, సిబ్బంది, చైల్డ్‌లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉచిత కార్తీక సౌర్ణమి ఆయుర్వేద జౌషధం పంపిణీ

అమలాపురం: వికాస తరంగిణీ వారి ఆధ్వర్యంలో ఈనెల 22 తేది గురువారం అమలాపురంలో జెడ్.పి బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో కార్తీక పౌర్ణమి ఆయుర్వేద జౌషధం ఉచితంగా పంపిణి చేస్తారని వికాస తరంగణి కార్యకర్త కాశిన చిన్నా తెలిపారు.

ఈ ఔషధం జలుబు, అస్తమా, సైనస్, దగ్గు, ఆయాసం, డస్ట్ ఎలర్జీ, ఇస్నోఫీలియా, బ్రాంకైటీస్, రోగాలు తగ్గుటకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ ఔషధం అనుభవజ్ఞులైన 200 మంది ఆయుర్వెదవైద్యులు అందించినట్లు తెలిపారు.

ఈ ఔషధం కార్తీక పౌర్ణమి రాత్రి 12గం..1గం మధ్యలో తీసుకోవాలని, ఔషధ సేవనమునకు ముందు నోరు మచినీటితో శుభ్రం చేసుకోవాలన్నారు. మిగిలిన వివరాలకు 9866369488, 7013896938లను సంప్రదించవలెనని తెలిపారు.

# చిన్న పిల్లలపై దాడులకు పాల్పడితే కఠినచర్యలు

యానాం: ఎవరైనా చిన్నపిల్లలను వేధించినా, దాడులకు పాల్పడినా వెంటనే 1098కు ఫిర్యాదుచేస్తే కఠినచర్యలు తీసుకుంటారని చైల్డ్‌లైన్ ప్రతినిధులు స్పష్టంచేశారు. బాల్యవివాహాలను ప్రోత్సాహించేవారికి ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహాల వలన కలిగే అనార్థలపై గ్రామస్తులకు చైల్డ్‌న్ కోఆర్డినేటర్ ఎన్. ప్రియంక గౌరవధ్యక్షులు నున్నా రామకృష్ణారావులు గ్రామస్తులకు అవగాహన కల్గించారు. బాలల సంక్షేమానికి ఆరోగ్యంకోసం తల్లిడదండ్రులు తీసుకోవలసిన చర్యలుపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు హెచ్ నూకరత్నం, కె. దేవి, శ్రీదేవి, జి శ్రీలక్ష్మీ, తాతారావు, రవితేజ తదితరులు పాల్గొన్నారు. సావిత్రినగర్ గ్రామంలో అంబేద్కర్ నగర్‌లోను బేటీబచావో, బేటీ పడావో పథకం ఆవశ్యకత గురించి స్త్రీ, శిశుసంక్షేమశాఖ అధికారి, బృందం ప్రచారం చేశారు. గ్రామ మహిళలతో ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లో రామచంద్రపురానికి చెందిన ప్రేమానందం బృందం ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటుచేశారు.

## ఘనంగా జష్నే ఇద్ మీలాదున్ నబీ వేడుకలు



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిది డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ - ఈ - అల్ ఖదీర్ ఆధ్వర్యంలో జష్నె ఇద్ మీలాదున్ నబీ వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు . ఈ మేరకు చిన్నారులు ఖురాన్ పఠించి నాతే కలాంలు ఆలపించారు. కార్యక్రమంలో బాగంగా హిమామ్ ( మతగురువు ) ఫిరోజ్ అలం తక్రిర్ పఠించారు. నేడు మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలకు పురస్కరించుకొని సీరత్ కమిటీ అధ్వర్యంలో పాత పోస్టాఫీస్ వద్ద నున్న హజ్రత్ ఇసాక్ మదీనా వలి దర్గా షరీఫ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో కోలని వాసులు పెద్ద ఎత్తున చిన్నారులు పాల్గున్నారు.

## డ్రైనేజ్ సమస్యలపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు

తాళ్లరేవు: తాళ్ళరేవు పంచాయతీ పరిధిలోని మాధవరాయుడు పేట శ్రీరాంనగర్ పేటలో ప్రధాన డ్రైనేజ్‌లో మురుగునీరు బయట కు వెళ్ళేవిధంగా చర్యలుచేపట్టాలని అధికారులకు ఫిర్యాదుచేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు ప్రధాన మురుగు కాలువలో నీరు నిల్వఉండటం వలన దుర్గంధం వెదజల్లుతూ విపరీతంగా దోమలు పుట్టుకు వస్తున్నాయిని ఈ వ్యర్థాలను కోరంగి ఆత్రేయ నదీ పాయలోకి వెళ్ళేవిధంగా నిర్మాణ పనులు చేపట్టాలని మట్టపర్తి శ్రీను, వాసం శెట్టి శ్రీనివాసు, జి. లక్ష్మీనరసింహరావు, మందనక్క తనుకురాజులు ఎంపిటివో సిహెచ్ చినబాబుకు వినతిపత్రం అందచేశారు. దీనిపై ఎంపిటివో స్పందిస్తూ ఉపాధిపథకం 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి నూకరాజు, కె. చిన్నా, కె. శ్రీనివాసురావు, కె. ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## డప్పు పింఛన్ దరఖాస్తు గడువు పొడిగించాలి
### - డప్పు కళాకారుల సంఘము డిమాండ్

అనకాపల్లి : డప్పు కళాకారుల పింఛన్ కోసం ఆన్ లైన్ ధరఖాస్తు గడువును పొడిగించాలని అ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కాటపల్లి అప్పారావు డిమాండ్ చేశారు. అనకాపల్లిలో మంగళవారం డప్పు కళాకారుల సంఘము సమావేశం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ గడవు పెంచాలని , తదితర సమస్యల పరిష్కరం కోసం ఈ నెల 26 న (సోమవారం )అనకాపల్లి ఆర్ డి ఓ కార్యాలయం వద్ద భారీ ధర్నా చేపడు తున్నట్లు తెలిపారు. సంఘము అధ్వర్యంలో పింఛన్ కోసం దశలవారి పోరాటాల చేస్తే, దీనికి స్పందించిన ప్రభుత్వం 1500 పింఛన్ ఇస్తామని ప్రకటించి, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు ప్రారంభించి నెల వ్యవధిలోనే వెబ్ సెట్ మూసివేయడం అన్యాయమన్నారు. పక్క జిల్లాల్లో డప్పు కళా కారులకు ఆన్ లైన్ నమోదు పై అవగహన కల్పిస్తే, విశాఖ జిల్లాలో సంబందిత అధికారులు అ ప్రయత్నమే చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆన్ లైన్ విదానాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ నెల నుంచి పింఛన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘము జిల్లా ఉపాద్యక్షులు బి .శ్రీనివాసరావు ,కె .వీరప్పరావు ,అచ్చిబాబు ,సింహచలం ,కె .అప్పారావు ,ఈ .కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# అత్యంత వైభవంగా తెప్పమహోత్సం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరంలొ కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తెప్పమహోత్సం మంగళవారం రాత్రి పంపాసరోవరంలో కనులుమిరుమిట్లు గొలిపే విధంగా అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మో త్సవాలు తరువాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమం ఇదే కావడంతో దేవ స్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసారు. సాయంత్రం 4 గం.లకు భాజా, భజంత్రీలు, వేద మంత్రాలు నడుమ అనంతలక్ష్మి సమేతుడైన శ్రీ సత్యదేవున్ని కొండపై నుండి కొండదిగువున ఉన్న పవర్ హౌస్ వద్ద సుగంధ పుష్పమాలికలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులు గావించారు. సాయంత్రం 5.45 గంటల నుండి విఘ్నేశ్వరుని పూజ, పుణ్యాఃవచనం, కలశ స్దాపన, ప్రతిమారాధన, తులసి దాత్రి పూజను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. పూజలు అనంతరం క్షేత్ర పాలకులైన సీతారాములు వారి సమక్షంలో శ్రీస్వామి, అమ్మవార్లను విద్యుద్దీపకాంతుల నడమ ఏర్పాటు చేసిన హంసవాహనములో శ్రీస్వామి, అమ్మవార్లను ముమ్మారు పంపాసరో వరంలో విహరింపచేసారు. భక్తులకు కనువింపు చేసే విధంగా బాణాసంచా కాల్చారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై పార్ధసారధి ఆద్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, చైర్మెన్ ఐవి.రోహిత్, ఏసి ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, పాలక మండలి సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు తది తరులు పాల్గొన్నార . శ్రీ స్వామివారి తెప్పోత్సవం అనంతరం పాత టోల్ గేట్ వద్ద భక్తులకు శ్రీ స్వామివారి ప్రసాదము పంపిణీ చేసారు.

# జనసేనతోనే మహిళలకు మేలు
### - సుందరపు విజయ్‌కుమార్



యలమంచిలి: జనసేనపార్టీ రాష్ట్ర నియోజకవర్గ నాయకులు సుందరపు విజయ్‌కుమార్ చేపట్టిన జనబాట కార్యక్రమం రెండో రోజు మంగళవారం ఏటికొప్పాక గ్రామంలో కొనసాగుతుంది. తెల్లవారు జామున ఐదు గంటల నుంచే ఇంటింటి ప్రచారం మొదలుపెట్టి జనసేన పార్టీ సిద్ధాంతాలు వివరిస్తూ ఆయన ఇంటింటి ప్రజారం నిర్వహించారు. జనసేన పార్టీ అధికారులకు వస్తే మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణి జరుగుతుంది అవినీతి లేని అన్ని పక్షాల అభివృద్ధి కోరుకునే పార్టీ ప్రజలు ఈసారి పార్టీకి మద్దతి ఇచ్చి ఆశీస్సులు అందజేయాలని అని కోరారు. ఆయన వెంట పైల రామ నాయుడు, ఆనం బాబ్జీ, లాలం సోము నాయుడు, లవుడు లోవరాజు, కత్తిపూడి సతీష్, డి. సూర్య, ఎస్. బాబ్జీ, కృపారావు, ప్రకాష్ తదితరులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన అక్షయ ఇన్ హోటల్‌ను సీజ్ చెయ్యండి.....



అరకులోయ: అరకులోయలో నిబందనల్ని ఉల్లంగించి చట్టవిరుద్దంగా నిర్మించిన అక్షయ ఇన్ హోటల్ లీజు రద్దు చేసి సీజ్ చెయ్యాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ మెరకు మంగళవారం స్తానీక గిరిజన సంఘం భవనములో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి కిండంగి.రామరావు, కె.మగ్గన్న, పాంగి.సురేష్ మాట్లాడుతూ గతంలో అనేక సందర్భల్లో రెవిన్యూ ఉన్నత అధికారుల ద్రుష్టికి ఈ విషయం తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదు అని తెలిపారు. లీజు యజమాని ఓలుగు రామరావు అనే వ్యక్తీ ప్రస్తుతం జి.వి.ఎమ్.సి లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి, అదే విధంగా రెస్టారంట్ బాగస్వాములు పాడేరు. ఎమ్.ఎల్.ఏ గిడ్డి.ఈశ్వరి, అరకు ఎమ్.ఎల్.ఏ సర్వేశ్వరావు, ఒక గిరిజన నేతరుడు బాలాజి.రమేష్, ప్రణీత్ ప్రధాన వాటదారులుగా ఉన్నారని, ఏ రకంగా వీరికి లీజు ఇచరని ప్రశ్నించారు. గతంలో అరకులోయలో ఇల్లు లేని నిరు పేదలు 400 మంది ధరఖాస్తులు చేసుకుంటే ఇప్పటి వరకు స్పందించని రెవిన్యూ అధికారుల ప్రజప్రతినిధులు గిరిజన నేతరులు వారు ఇచే కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలుగా అడ్డగోలుగా చట్టాలను ఉల్లంగిస్తు నిభందనలకు పాత్రవేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అమ్ముడు పోతున్న రెవిన్యూ ఇంచార్జీ డి.టి, మరియు అక్షయ ఇన్ రెస్టారెంట్ పై చర్యలు చేపట్టి వెంటనే సీజ్ చెయ్యాలని స్తానీక గిరిజన, మరియు సి,పి,ఎమ్ నాయకులు బాలదేవ్, రామరావులు ప్రజాసంఘాలతో డిమాండ్ చేస్తున్నారు.

# ఆదిత్యలో విజ్ఞాన దాయకంగా ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



కాకినాడ/గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో ఎన్.ఐ.టి. వరంగల్ వారి సౌజన్యంతో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజ్ఞానదాయకంగా విజయవంతంగా ముగిసి నట్లు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. "మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్" అనే అంశం పై ఈ వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఎన్.ఐ.టి. వరంగల్ కు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.ఆర్.వి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నేటి శాస్త్ర సాంకేతిక రంగాలలో మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకొని ముందుకు సాగాలని అందుకు ఇటువంటి కార్యశాలలు ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఆదిత్య యాజమాన్యం ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటుచేయడం అభినంద నీయమని అన్నారు.నేటి విద్యావిధానంలో ఉపాధ్యా యులు నిరంతరం నేర్చుకొంటూ ఉంటేనే విద్యార్థికి సరైన రీతిలో భోదించే సామర్థ్యం పెంపొందించు కోగలం అని అన్నారు. వారం రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగు కార్యక్రమాలలో జె.ఎన్.టి.యు.కాకినాడ నుండి ప్రొ. వి. రవీంద్రనాథ్ ,ఎన్.ఐ.టి .వరంగల్ నుండి ప్రొ.డి.వి.ఎల్. ఎన్.సోమ యాజులు, ఎన్.ఐ.టి.ఎ.పి నుండి నగేష్ బట్టు, బెంగళూర్ నుండి అశ్విని జిందాల్, లింకేడిన్‌లు పాల్గొని తమ అమూల్యమైన సూచనలు సలహాలతో ఉపాధ్యాయులకు ఎంతో విలువైన సూచనలు సలహాలను అందించారని డా. ఎం.ఎస్.ఆర్ తెలియ జేసారు. డా. ఎస్.రమాశ్రీ కో ఆర్డినేటర్‌గా వ్యవహ రించిన ఈ కార్యక్రమంలో సుమారు 50మంది వివిధ కళాశాలల నుండి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థలకు చెందిన ప్రిన్సిపల్స్ డా. టి.కె.రామకృష్ణారావు, డా.ఆదిరెడ్డి రమేష్, వైస్ ప్రిన్సిపల్స్ డా. వి.శ్రీనివాసరావు, డా.ఎస్.రమాశ్రీ, ప్రొ. ఎ .రామకృష్ణ విభాగాధిపతులు ప్రొ.ఎ.వానతి, ప్రొ.ఎం.రాజబాబు, సి.ఎస్.ఇ,ఐ.టి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించిన విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహస్వామి అనంతరం ఆగమ వేద పాఠశాలలో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సభలో ఆగమ,వేద విద్యార్థులకు వస్త్రాలతో సత్కరించి అభినందించారు....



# ప్రజల విశ్వాసాన్ని అణచి వేస్తున్నారు

## కేరళ ప్రభుత్వంపై అమిత్‌షా ఆరోపణలు

న్యూఢిల్లీ: శబరిమల వ్యవహారంలో కేరళ ప్రభుత్వం భక్తుల విశ్వాసాలను అణచివేసేలా ప్రవర్తిస్తోందని భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా విమర్శించారు. ఆలయానికి వచ్చే భక్తులను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గులాగ్ ఇన్‌మేట్స్‌గా (జోసెఫ్ స్టాలిన్ హయాంలోని సోవియట్ యూనియన్‌లో లేబర్ క్యాంపులను ఏర్పరిచి అందులో లక్షల మందిని బలవంతంగా నిర్బంధించిన వ్యవస్థ) పరిగణిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడి విశ్వాసాన్ని పరిరక్షించేందుకు భాజపా కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. శబరిమల భక్తుల విషయంలో కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అసంతృప్తిగా ఉంది. బాలికలు, మహిళలు, వృద్ధుల పట్ల కేరళ పోలీసులు అమానవీయంగా ప్రవర్తిస్తున్నారు. దర్శనం కోసం వచ్చిన వారికి కూడు, గూడు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. తీర్థయాత్రకు వచ్చిన వారికి చుక్కలు చూపిస్తున్నారు. అని మంగళవారం ఉదయం ఆయన ట్వీట్ చేశారు.

శబరిమల ఆలయంలోకి మధ్య వయస్కులైన మహిళలను అనుమతించాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆలయానికి వెళ్లే మార్గాల్లో నిరసనకారులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. సుప్రీం తీర్పు వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకూ ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన దాదాపు 12 మంది మహిళలను నిరసనకారులు అడ్డుకున్నారు.

# పాకిస్థాన్ చాలా కాలం నుంచి ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ చాలా కాలం నుంచి ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోందని తాజా నివేదిక చెప్తోంది. ఆ దేశ కరంట్ ఖాతా లోటు జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 18 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరిందని తెలిపింది. అదేవిధంగా ద్రవ్య లోటు జీడీపీలో 6.6 శాతానికి పెరిగిందని పేర్కొంది. కరంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు తీవ్రంగా పెరుగుతున్నట్లు వివరించింది.

ఫిచ్ సొల్యూషన్స్ అనాలసిస్ ఈ నివేదికను రూపొందించినట్లు పాకిస్థాన్ మీడియా డాన్ తెలిపింది.

ఆర్థిక సంక్షోభంతో అవస్థలు పడుతున్న పాకిస్థాన్ 6 బిలియన్ అమెరికన్ డాలర్ల బెయిలవుట్ ఇవ్వాలని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్)ను కోరింది. పాకిస్థాన్ ఇప్పటికే ఐఎంఎఫ్ నుంచి 12సార్లు నిధులను స్వీకరించింది. ఈసారి బెయిలవుట్ ఇచ్చేందుకు ఐఎంఎఫ్ కఠిన షరతులను విధిస్తున్నట్లు సమాచారం.

# తమిళనాడుకు మళ్లీ భారీ వర్షాలు



చెన్నై: గజ తుపాను కారణంగా అల్లాడిపోయిన తమిళనాడులో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా రాగల 24 గంటల్లో తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ద్రోణి తమిళనాడుకు పశ్చిమవైపు పయనిస్తోందని చెన్నైకి చెందిన వాతావరణ శాఖ అధికారి ఎస్.బాలచంద్రన్ తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరిలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల 24 గంటల్లో మరికొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం పడొచ్చు అని ఆయన వెల్లడంచారు. కాంచీపురం, పుదుచ్చేరి, విలుప్పురం, కడలూరు, తిరువణ్ణామలై, నాగపట్టణం, కరైకల్, అరియాలుర్ జిల్లాలో భారీ వర్షం పడే అవకాశం ఉంది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నవంబరు 16న వచ్చిన గజ తుపాను కారణంగా నాగపట్టణం తీవ్రంగా దెబ్బతింది. ఇప్పుడు మరోసారి అదే ప్రాంతానికి ముప్పు వాటిల్లనున్నట్లు అధికారులు హెచ్చరించారు. గజ తుపాను కారణంగా దాదాపు 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. లక్షల ఎకరాల్లో పంట నీటమునిగింది. భీకర గాలులు ధాటికి పలు ఇళ్లు నేలకూలాయి. దీన్నుంచి ప్రజలు ఇంకా కోలుకోకముందే మరోసారి భారీ వర్షాలు రానుండటంతో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది.

# సోనియా రాక.. రేవంత్‌కు కీలక బాధ్యతలు

మేడ్చల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ నెల 23న తెలంగాణకు రానున్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభలో సోనియా ప్రసంగించబోతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్‌లో సభ నిర్వహణ ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం అప్పగించింది. సోనియా సభ ఏర్పాట్లను కీలక బాధ్యతగా తీసుకున్న రేవంత్ రెడ్డి.. మంగళవారం మేడ్చల్ సభా స్థలానికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సోనియా గాంధీ టూర్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తెలంగాణ ప్రజల కలను సోనియా గాంధీ నెరవేరిస్తే.. ప్రజల ఆకాంక్షలను కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందన్నారు. కష్టాలకోర్చి తెలంగాణ ఇచ్చిన సోనియాకు కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో ప్రజాకూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేసీఆర్ నాలుగేళ్ల పాలనకు ప్రజలు వేసే మార్కులు సున్నా అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. త్యాగాలు ప్రజలవైతే.. భోగాలు కేసీఆర్‌వి అని ఆయన విమర్శించారు. ప్రగతి భవన్‌ను కేసీఆర్ పైరవీ భవన్‌గా మార్చేశారని, కేసీఆర్ కుటుంబంతో బందీ అయిన తెలంగాణకు విముక్తి కావాలని, డిసెంబర్ 7 లోపు రెండు వికెట్లు పడడం ఖాయమని రేవంత్ అన్నారు.

# ఘనంగా 51వ గ్రంధాలయ వారోత్సవాలు



రావులపాలెం : శాఖా గ్రంధాలయం, రావులపాలెం నందు మంగళవారం 51వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు గ్రంధాలయాధికారి పి. గౌరీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగు, పాటలు, వకృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధాలయ మాజీ డైరెక్టర్ కుడిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా గ్రంధాలయంలో పొందుపర్చిన అతి విలువైన పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అదేవిధంగా గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో విద్యార్థులకు పుస్తకాలపై అవగాహన కల్పించారు. అలాగే మండల పరిధి గోపాలపురంలో గల శాఖా గ్రంధాలయంలో శాఖాధికారి పి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ, క్విజ్, లైబ్రరి అటెండెన్స్‌పై పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు యోగ్యతా పత్రాలను బహుమతి ప్రధానోత్సవాలు రిటైర్డ్ పంచాయితీ కార్యదర్శి సత్తి వెంకట సూర్యనారాయణ రెడ్డి చేతులమీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమాఖ్య అధ్యక్షుడు గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి, ఆకుల ఆదినారాయణ, కె. సుబ్బారావు, వెలగల వెంకటరెడ్డి, మైగాపుల రామారావు, సలాది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 23 నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ : సీఈవో

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను ఖరారు చేశామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్ వెల్లడించారు. 7,45,838 మంది కొత్త ఓటర్లు, 243 మంది ప్రవాసులు ఓటర్లుగా నమోదయ్యారని ఆయన మీడియాకు తెలిపారు. తాజాగా ప్రకటించిన జాబితా ఆధారంగానే డిసెంబర్ 7న పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తామని, బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి స్లిప్పులు పంపిణీ చేయాలని సూచించారు. బల్క్‌గా ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మిగిలిన ఓటరు స్లిప్పులు ఓటింగ్ రోజు పోలింగ్ కేంద్రం వద్ద పెట్టి పంపిణీ చేస్తామని తెలిపారు. ఓటరు స్లిప్పులపై పోలింగ్ కేంద్రం మ్యాప్, వివరాలు కూడా ఉంటాయని చెప్పారు.

***పోలింగ్ రోజు 48 వేల మంది పోలీసులు***

రాష్ట్ర వ్యాప్తంగా 119 స్థానాలకు గాను 3,583 నామినేషన్లు దాఖలయ్యాయని రజత్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.80 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. మొత్తం 32,796 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9,445 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది కోసం 1,60,509 మందిని గుర్తించామని, రాష్ట్ర స్థాయిలో 35 వేల మంది పోలీసు సిబ్బంది ఉన్నారని చెప్పారు. పోలింగ్ రోజు మొత్తం 48 వేల మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. 279 కంపెనీల కేంద్ర బలగాలు కూడా విధుల్లో ఉంటాయని చెప్పారు. ఉద్యోగులందరూ ఎన్నికల విధుల్లో పాల్గొనాలని సూచించారు. మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాలో పోలింగ్ సిబ్బంది కొరత ఉందని, కొన్ని నియోజకవర్గాల్లో బుధవారం కూడా నామ పత్రాల పరిశీలన జరుగుతుందని చెప్పారు.

3,500 ఫిర్యాదులు

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై స్పందిస్తున్నామని రజత్ కుమార్ చెప్పారు. నోటీసులకు ఇచ్చే వివరణల ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు సీవిజిల్ యాప్ ద్వారా 3,500 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 2,220 సరైనవిగా గుర్తించామన్నారు. ఐదు లక్షల ఓటర్ గుర్తింపు కార్డులు మీ సేవకు అందించామని, నెలాఖరు వరకు కొత్త ఓటర్లందరికీ గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

తనిఖీల్లో భాగంగా రూ.90.72 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నామని సీఈవో తెలిపారు.

# 590పై హర్షం వ్యక్తం చేసిన ఏపీపీడియూ

**ఎస్ ఎస్ అధ్యక్షుడు డి వి ఎస్ రామరాజు**

సింహాచలం: హిందూ రిలీజియన్ ఇన్స్టిట్యూషన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీ ఓ ఎం ఎస్ నెం 590 ను విడుదల చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రధాన దేవాలయముల ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డివిఎస్ రామ రాజు (హరి) ఉద్యోగులు తరుపున కృతజ్ఞతలు తెలుపుతు హర్షం వ్యక్తం చేశారు .ఈ జి ఓ ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కే ఈ కృష్ణమూర్తి చేతులమీదుగా సోమవారం అందుకున్నారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ జీవో ద్వారా కొత్తగా కొన్ని రూల్స్ ఏమండమెంట్స్ చేస్తూ సర్వీస్ రూల్స్ విడుదల చేసినందుకు ఈ జీవో వలన గత కొన్నిసంవత్సరాలుగా ఉన్న పదోన్నతులు కల్పించడానికి వీలుగా చర్యలు తీసుకొనవలసిందిగా దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌ను కోరామని ఈ జీవో విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దేవాదాయ శాఖ వారికి సంఘ అధ్యక్షుడు హరి మరియు గ్రేడ్ 1 కార్యనిర్వహణాధికారి సంఘ సభ్యులు చక్రధం కృతజ్ఞతలు తెలియచేశారు



# వైభవంగా యాజ్ఞవల్క్య సుప్రభాతమ్ ఆడియో ఆవిష్కరణ




రావులపాలెం : ప్రాత:స్మరణీయులైన ఋషి పరంపరలో యాజ్ఞవల్క్య మహర్షి ఒకరని, యజ్ఞవల్కుడు, సునంద దంపతుల కుమారుడు ఋషిబుంగవుడు యజ్ఞవల్క్యుడు అని టిటిడి వేద పండితులు పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని తెలిపారు. స్థానిక పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని తన ఇంటి వద్ద యాజ్ఞవల్క్య జయంతిని పురస్కరించుకొని తన తల్లి పెడసనగంటి వెంకటరమణమ్మ చేతుల మీదుగా ఆడియో ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భముగా అవధాని మాట్లాడుతూ యజ్ఞవల్క్య మహర్షి ఋగ్వేదము, సామవేదము, అధర్వణవేదాలు అభ్యసించారని, తరువాత సూర్యభగవానుని ఆరాధించి శుక్లయజుర్వేదాన్ని అభ్యసించి గురువుకన్నా గొప్పవారయ్యారన్నారు. ఇంతటి గురువర్యులను మనస్పూర్తిగా ప్రతి నిత్యం స్మరించుకోవాలనే తపన తనలో కలిగిందని, అదే భక్తిభావంతో తాను స్వయంగా రచించి, ఆడియోను తయారు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆడియోలో యాజ్ఞవల్క్య సుప్రభాతమ్, ఈశావోస్యోపనిషత్‌ను తెలుగులో తాత్పర్య సహితంగా మొట్టమొదటి సారిగా సొంత ఆడియోను తన కంఠస్వరంతో పొందుపర్చి విడుదల చేసినట్లు పెడసనగంటి తెలిపారు. అశేష ఆధ్యాత్మిక సంపదలను ప్రపంచానికి ప్రసాదించిన శ్రీ యాజ్ఞవల్క్యమహర్షి సుప్రభాతమును, బ్రహ్మజ్ఞానమును ప్రసాదించే ఈ శావాస్యోపనిషత్ అందరు విని ఆచరించి ఆధ్యాత్మిక సంపదలను పొందవలసినదిగా ఆయన కోరారు. యాజ్ఞవల్క్య మహర్షి మనకు అందజేసిన అనేక ధర్మశాస్త్ర గ్రంధములను పండిత సామాన్య ప్రజలకు సహితం అర్ధమయ్యే రీతిగా అనేక ఆడియోలు భవిష్యత్తులో అందిస్తానన్నారు. ఈ ఆడియో ఆవిష్కరణలో చంద్రమౌళి శర్మ, సత్తి కాశిరెడ్డి, సత్తి మంగిరెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి దొండపాటి నాగసత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొని ఇంతటి మహత్తర ఆడియోను జనులకు అందజేసిన పెడసనగంటిని అభినందించారు.

# ఘనంగా టింబర్ డిపో ఆవరణలో వన మహోత్సవం



రావులపాలెం : స్నేహభావానికి ప్రతీకగా కుల మతాలకు అతీతంగా కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో కార్తీక వన సమారాధన మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఆహ్వాన సంఘ అధ్యక్షులు పోతంశెట్టి కనికిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పడాల రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో రావులపాలెం కాలువ అవతల కనికిరెడ్డి టింబర్ డిపో ఆవరణలో నిర్వహిస్తున్న ఈ కార్తీక వన సమారాధన మహోత్సవానికి ప్రముఖులు, గ్రామ పెద్దలు, మండలంలోని పుర ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి కుల మత వర్గ తారతమ్యాలు లేకుండా రావులపాలెం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలనుండి భక్తులు అశేష సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన సభలో పలు రంగాల్లో విశేష సేవలు అందిస్తు సామాజిక సేవకులుగా ఉన్న ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో నడింపల్లి రామకృష్ణంరాజు, గ్రామీణాభివృద్ధిలో పోతుమూడి విజయలక్ష్మి, లా & ఆర్డర్‌లో సిహెచ్ విద్యాసాగర్, అంధుల పాఠశాల అభివృద్ధిలో కాయల సింహాద్రి, విద్యారంగంలో వెలగల వెంకటరెడ్డిలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పూలమాలలు వేసి, దుస్సాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేసారు. ఈ కార్యక్రమంలో విక్టరి వెంకటరెడ్డి, మిల్లు రామయ్య, దుళ్ళ వెంకటేశ్వర్లు, కుడిపూడి నాగ భూషణం మాస్టారు, సిఆర్‌సి అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, డిసిఎమ్ఎస్ చైర్మన్ కెవి సత్యనారాయణరెడ్డి, శ్యామ్ మాస్టారు, కె.దొర, కమిటీ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


నరేంద్ర మోడీ
ప్రధానమంత్రి
"ఉద్దేశము మంచిదైనపుడు, అభిప్రాయం స్వచ్ఛమైనపుడు, మరియు పాలసీలు స్పష్టమైనపుడు కష్టమైన లక్ష్యాలను సైతం సాధించవచ్చు"
Saubhagya
ప్రధానమంత్రి సహజ్ బిజ్లీ హర్ ఘర్ యోజన
सत्यमेव जयते
విద్యుత్తు మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
ప్రతి గ్రామమునకు విద్యుత్తు అందుబాటులో ఉంది,
ప్రతి ఇంటికి త్వరలో విద్యుత్తు సరఫరా జరగనుంది.
2 కోట్ల ఇళ్లు ఇప్పటికే విద్యుదీకరించబడ్డాయి.
మార్చి 2019కు ముందు ప్రతి ఇళ్లు విద్యుదీకరించబడనుంది.
నవీన భారతదేశం వెలుగులు నిండిన భారతదేశం
గ్రామీణ విద్యుదీకరణ ఈ సంవత్సరము భారతదేశము సాధించిన
అత్యుత్తమ విజయాలలో ఒకటిగా
అంతర్జాతీయ విద్యుత్తు ఏజెన్సీ గుర్తించింది
కష్టతరమైన కొండలు, చట్టమైన అడవులు లేదా దూరంగా ఉన్న ప్రాంతాలు, ఏమైనప్పటికీ,
అన్ని సవాళ్ళను ఎదుర్కొంటూ సౌభాగ్య ప్రతి ఇంటికి చేరనుంది.
మీకు విద్యుత్తు కనెక్షన్ అందిందా? లేనిచో, దగ్గరలోని విద్యుత్తు క్యాంపును గాని లేదా 1912కు గాని కాల్ చేయండి
davp 34101/13/0006/1819